TS-11-0036701

బంధాలు ఎప్పుడూ
బలమైనవే..
"స్వార్థ"లే వాటిని
బలహీనపరుస్తూ ఉంటాయి.

నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

నేటి చర్చ జాతీయ తెలుగు దిన పత్రిక

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 68 శుక్రవారం, నవంబర్ 06, 2026 , పేజీలు - 12 వెల : 2/-

కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు

ప్రభుత్వం సిద్ధం!

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం



హైదరాబాద్,నవంబర్ 05 : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో జరిగిన 38వ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. అనంతరం మంత్రులు వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడించారు. మూడు బ్యారేజీల ఫౌండేషన్ కటాఫ్ వాల్, డౌన్‌స్ట్రీమ్, కాంక్రీట్ డయాఫ్రం వాల్‌లో లోపాలను జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్డీఎస్ఏ) గుర్తించి పలు సూచనలు చేసిందని మంత్రి తెలిపారు. ఎన్డీఎస్ఏ సూచించిన పరీక్షలన్నింటినీ నిర్వహించి, వాటి వివరాలను కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), ఎన్డీఎస్ఏకు నివేదించినట్టు చెప్పారు. ఆయా సంస్థల సూచనల మేరకు మూడు బ్యారేజీల మిగతా2లో...

పారా అథ్లెట్ల పోరాటం

దేశానికి స్ఫూర్తి

114 పతకాలతో భారత్ చరిత్రాత్మక ఘనత.. క్రీడాకారులతో ప్రధాని మోదీ ప్రత్యేక భేటీ



న్యూఢిల్లీ,నవంబర్ 05 : ఆసియా పారా గేమ్స్-2026లో భారత క్రీడాకారులు సాధించిన చారిత్రాత్మక విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. పారా అథ్లెట్ల పోరాటం, పట్టుదల, అంకితభావం ప్రతి భారతీయుడికీ స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు. గురువారం న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో పతక విజేతలతో ప్రత్యేకంగా సమావేశమై అభినందించారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. గతంలో పిల్లలు క్రీడలను వృత్తిగా ఎంచుకోవడానికి తల్లిదండ్రులు సంకోచించేవారని గుర్తుచేశారు.

మిగతా2లో...

ఇందిరమ్మ కుటుంబాలతో

దీపావళి..

ప్రజాప్రతినిధులకు సీఎం పిలుపు

లబ్ధిదారుల సొంతింటి సంతోషంలో
నేనూ భాగస్వామినవుతా..
ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా
పాల్గొనాలి: సీఎం రేవంత్‌రెడ్డి



పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ

గ్లోబల్ సమ్మిట్!

డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు నిర్వహణ.. ఏర్పాట్లపై సీఎస్ సంజయ్ జాజు సమీక్ష



హైదరాబాద్,నవంబర్ 05 : ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్2026ను దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రదర్శనగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ఈ సదస్సు జరగనుందని వెల్లడించారు. గురువారం సచివాలయంలో సమ్మిట్ ఏర్పాట్లపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజాలకు ఆహ్వానాలు పంపినట్లు, ఇప్పటికే పలు ప్రముఖ సంస్థలు పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు. అంచనాలకు మించి స్పందన వస్తోందని పేర్కొన్నారు. సమ్మిట్‌లో రక్షణ, పారిశ్రామిక, ఫార్మాలైఫ్ సైన్సెస్ ఎక్స్‌పోలు

మిగతా2లో...



ఎన్నికల పెండింగ్ బిల్లులు

వెంటనే చెల్లించాలి

సీఈఓ సుదర్శన్‌రెడ్డికి డిప్యూటీ కలెక్టర్ల సంఘం వినతి

హైదరాబాద్,నవంబర్ 05 : ఎన్నికల నిర్వహణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి గురువారం తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. రిటర్నింగ్ అధికారులు (ఆర్ఓలు), సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్ఓలు) చేసిన అదనపు ఖర్చుల

మిగతా2లో...

గల్లంతైన 16 మంది

సురక్షితం

- బేతుపల్లి ఘటనపై ఉత్కంఠకు తెర..
అర్ధరాత్రి సాహసోపేత రెస్క్యూ ఆపరేషన్



అక్రమ కట్టడాలపై

కవిత కన్నెర్ర!

- నెల రోజుల్లో సమగ్ర సర్వే చేపట్టాలి..
లేదంటే పార్టీ తరపున రెడ్‌మార్క్ వేస్తాం



హైదరాబాద్,నవంబర్ 05 : ఖానామెట్ పరిధిలోని అయ్యప్ప సొసైటీలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై సమగ్ర సర్వే నిర్వహించి చర్యలు తీసుకోవాలని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందుకు నెల రోజుల గడువు ఇస్తున్నామని, అప్పటికీ చర్యలు తీసుకోకపోతే తమ పార్టీ కార్యకర్తలే అక్రమ కట్టడాలకు రెడ్‌మార్క్ వేస్తారని హెచ్చరించారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం మీడియాతో

మిగతా2లో...

కొడంగల్‌లో మూడు రోజుల పాటు

సీఎం రేవంత్ పర్యటన

రూ.9,053 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..
50 వేల మంది రైతులతో భారీ సభ



ముగిసిన పరిషత్ ఎన్నికల పోలింగ్.. 76న ఓట్ల లెక్కింపు!

చెదురుమదురు ఘటనల మధ్య ముగిసిన ఓటింగ్..
21,012 మంది అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో....

పారా అథ్లెట్ల పోరాటం దేశానికి స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు కేంద్ర ప్రభుత్వం క్రీడారంగంలో మౌలిక సదుపాయాలు, శిక్షణ, అవకాశాలను మెరుగుపరుస్తోందన్నారు. యువత కలలు, ప్రతిభ వృథా కాకుండా వ్యవస్థలో మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు.ఆసియా పారా గేమ్స్‌లో తొలిసారిగా 61 మంది భారత క్రీడాకారులు పాల్గొనడం విశేషమని మోదీ పేర్కొన్నారు. రెండు స్వర్ణ పతకాలు సాధించిన ఆర్చర్ శీతల్ దేవి, దృష్టిలోపాన్ని అధిగమించి అద్భుత ప్రదర్శన చేసిన అథ్లెట్ సిమ్రన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుత విజయాలతో ఆగిపోకుండా 2028 లాస్ ఏంజెలెస్ పారాలింపిక్స్‌లో మరిన్ని పతకాలు సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. జపాన్‌లోని ఐచి–నగోయాలో ఇటీవల ముగిసిన ఆసియా పారా గేమ్స్‌లో భారత్ మొత్తం 114 పతకాలు సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఇందులో 30 స్వర్ణాలు, 35 రజతాలు, 49 కాంస్య పతకాలు ఉన్నాయి. గతంలో భారత్ సాధించిన 108 పతకాల రికార్డును అధిగమించి అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేసింది. ఈ విజయాల్లో 97 మంది భారత పారా అథ్లెట్లు భాగస్వాములయ్యారు.

ఇందిరమ్మ కుటుంబాలతో దీపావళి..

హైదరాబాద్,నవంబర్ 05 : పేదల సొంతింటి కల సాకారమైన వేళ ఈ దీపావళి పండుగను ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి జరుపుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ‘మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి’ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం సామాజిక మాధ్యమం ‘ఎక్స్’ వేదికగా స్పందిస్తూ.. పేదల సొంతింటి సంతోషంలో తాను కూడా భాగస్వామిని కానున్నానని పేర్కొన్నారు.ఈ దీపావళికి తాను ఒక ఇందిరమ్మ ఇంటికి వెళ్లి లబ్ధిదారుల కుటుంబంతో కలిసి పండుగ జరుపుకోనున్నట్లు సీఎం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు కూడా తమ ప్రాంతాల్లోని ఇందిరమ్మ ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులతో కలిసి దీపావళి జరుపుకోవాలని కోరారు. పేద కుటుంబాల ఆనందంలో పాలుపంచుకుంటూ వారి ఇళ్లలో దీపాలు వెలిగించాలని సూచించారు.రాష్ట్రంలో తొలి విడతలో మంజూరైన 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లలో ఇప్పటికే 2,21,500 ఇళ్ల నిర్మాణాలు పూర్త యాయి. మరో 1.90 లక్షల ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి. పేదలకు సొంతింటి భద్రత, ఆత్మగౌరవం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. లబ్ధిదారుల ఇళ్లలో దీపావళి వేడుకలు నిర్వహించాలన్న సీఎం పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్!

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించనున్నారు. యువ పారిశ్రామికవేత్తలు, జెన్–జీ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక స్టార్టప్ పెవిలియన్, క్రియేషన్ కార్నర్ ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ క్లైమేట్ కాంక్లేవ్, విద్యా సదస్సుతో పాటు ఏరోబాటిక్ ఎయిర్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.ఇప్పటికే హైదరాబాద్, ఢిల్లీలో కర్టెన్ రైజర్ కార్యక్రమాలు పూర్తయ్యాయని, ప్రతినిధుల నమోదు ప్రక్రియ ప్రారంభమైందని సంజయ్ జాజు తెలిపారు. ‘రైజింగ్ తెలంగాణ’ లక్ష్య సాధనలో భాగంగా ప్రపంచ పారిశ్రామికవేత్తలను రాష్ట్రంలో పెట్టుబడులకు ఆకర్షించడమే సమ్మిట్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

ఎన్నికల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి)

బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.2023 అసెంబ్లీ, 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కేటాయించిన బడ్జెట్ సరిపోకపోవడంతో అధికారులు అదనంగా ఖర్చు చేయాల్సి వచ్చిందని లచ్చిరెడ్డి వివరించారు. ఎన్నికల నిర్వహణ కోసం కొందరు అధికారులు అప్పులు చేసి ఖర్చులు భరించారని, ఇప్పటికీ ఆ మొత్తాలు తిరిగి అందలేదని తెలిపారు.

బకాయిల చెల్లింపులో జాప్యం కారణంగా అప్పులు ఇచ్చినవారు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని, కొందరు రుణదాతలు కోర్టులను ఆశ్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల కార్యాలయాలు, నివాసాలకు వెళ్లి డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేయడం వల్ల వారి గౌరవానికి భంగం కలుగుతోందన్నారు.నాంపల్లి అసెంబ్లీ, మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గాలకు సంబంధించిన అదనపు వ్యయ ప్రతిపాదనలు సహా వివిధ స్థాయిల్లో పెండింగ్‌లో ఉన్న బడ్జెట్ ప్రతిపాదనలను వెంటనే పరిశీలించి నిధులు విడుదల చేయాలని సంఘం కోరింది.

అక్రమ కట్టడాలపై కవిత కన్నెర్ర!

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడిన కవిత.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అయ్యప్ప సొసైటీలో గురుకుల ట్రస్ట్‌కు చెందిన భూముల్లో 500 నుంచి 700 వరకు అక్రమ నిర్మాణాలు వెలిశాయని ఆరోపించారు. మరో 80 భవనాలు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.రిజిస్ట్రేషన్లు సాధ్యం కాని భూముల్లో నోటరీల ద్వారా లావాదేవీలు జరుపుతున్నారని, పది అంతస్తుల వరకు భవనాలు నిర్మిస్తున్నారని కవిత ఆరోపించారు. వాటిలో పీజీ హాస్టళ్లు, కళాశాలలు నిర్వహిస్తున్నారని, కనీస భద్రతా ప్రమాణాలు కూడా పాటించడం లేదని పేర్కొన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు.అక్రమ నిర్మాణాలపై వార్తలు సేకరించేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులను భవన యజమానులు బెదిరిస్తున్నారని కవిత ఆరోపించారు. అయ్యప్ప సొసైటీలో సమగ్ర సర్వే నిర్వహించి, అనుమతులు లేని నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలు అక్కడి భూములు, ఫ్లాట్లు కొనుగోలు చేసే ముందు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

పోలీసులపై ఫిర్యాదులేవీ అందలేదు!

- జులై 20న జంతర్ మంతర్ నిరసనలపై సుప్రీంకోర్టుకు ఉన్నత స్థాయి కమిటీ నివేదిక



న్యూఢిల్లీ,నవంబర్ 05 : జంతర్ మంతర్ వద్ద జులై 20న జరిగిన నిరసనల సందర్భంగా పోలీసులు అరాచకత్వానికి పాల్పడ్డారంటూ భౌతికంగా గానీ, ఆన్‌లైన్‌లో గానీ ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ఉన్నత స్థాయి విచారణ కమిటీ (హెచ్‌పీఈసీ) వెల్లడించినట్లు సుప్రీంకోర్టు తెలిపింది. అక్టోబర్ 31న సమర్పించిన చర్యల నివేదికలో ఈ విషయం పేర్కొన్నట్లు గురువారం కోర్టు వెల్లడించింది.పోలీసుల చర్యలకు సంబంధించిన వీడియో క్లిప్పులు, ఇతర ఆధారాలను కమిటీ పరిశీలనకు సమర్పించేందుకు పిటిషనర్లకు కోర్టు అవకాశం కల్పించింది. ఫిర్యాదులను అజ్ఞాతంగా నమోదు చేసేందుకు కమిటీ ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించింది. నిరసనల సందర్భంగా పోలీసులు ఉపయోగించిన మందుగుండు సామగ్రి వివరాలను సమర్పించకపోవడంపై పిటిషనర్లు ప్రశ్నించారు.అందుబాటులో ఉన్న సమాచారాన్ని పరిశీలించి జాప్యం లేకుండా నివేదికలు ఇవ్వాలని కమిటీని సుప్రీంకోర్టు ఆదేశించింది. నెల రోజుల్లో తొలి నిజ నిర్ధారణ నివేదిక సమర్పించాలని స్పష్టం చేసింది. ఫిర్యాదుల కోసం నిరవధికంగా వేచి ఉండలేమని పేర్కొంటూ, ఈ కేసుపై డిసెంబర్‌లో మరోసారి విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది.

కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు ప్రభుత్వం సిద్ధం!

(మొదటి పేజీ తరువాయి)

మరమ్మతులను త్వరలోనే యుద్ధప్రాతిపదికన పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు.డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్2026కు సంబంధించి సీనియర్ మంత్రులు, ఉన్నతాధికారులకు బాధ్యతలు అప్పగించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర పారిశ్రామిక విధానాలు, ఇతర రంగాల్లో విధానాలను సరళీకృతం చేయడం ద్వారా ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ ముందుకెళ్తోందన్నారు. ఈ సమ్మిట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 2.25 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లు పూర్తయ్యాయని మంత్రి వెల్లడించారు. ఈ నేపథ్యంలో ‘మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి’ కార్యక్రమాన్ని నిర్వహించాలని క్యాబినెట్ నిర్ణయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి గ్రామ సర్పంచ్ వరకు ప్రజాప్రతినిధులంతా తమ పరిధిలోని ఒక ఇందిరమ్మ ఇంట్లో జరిగే దీపావళి వేడుకల్లో పాల్గొనాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ నెల 7, 8, 9 తేదీల్లో ముఖ్యమంత్రి కొడంగల్‌లో మెగా రైతు మేళా, పారిశ్రామిక ప్రదర్శనతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారని, మంత్రులందరూ పాల్గొనాలని నిర్ణయించినట్లు తెలిపారు.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న సిద్దిపేటలో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతి వార్డు, గ్రామపంచాయతీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. దీనితో పాటు రెండో విడత ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల కోసం వేర్వేరుగా కమిషన్లు ఏర్పాటు చేయాలని క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.

అలాగే రాష్ట్రంలోని ఏడు ప్రాంతాల్లో రెవెన్యూ శాఖకు చెందిన భూములను అవసరాల మేరకు వివిధ ప్రభుత్వ శాఖలకు బదిలీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి వివరించారు.

గల్లంతైన 16 మంది సురక్షితం

సత్తుపల్లి, నవంబర్ 05 :ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లి పెద్దచెరువు వద్ద బుధవారం సాయంత్రం మొదలైన ఉత్కంఠ చివరకు సుఖాంతమైంది. చెరువులో చిక్కుకున్న ఎనిమిది మంది మత్స్యకారులను రక్షించేందుకు వెళ్లిన ఎన్డీఆర్ఎఫ్ బృందం పడవ బోల్తా పడటంతో మత్స్యకారులతో పాటు సహాయక సిబ్బంది కూడా చెరువులో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వెంటనే రంగంలోకి దిగి అర్ధరాత్రి వరకు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించాయి. చీకటిని సైతం లెక్కచేయకుండా మొత్తం 16 మందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చాయి.రెస్క్యూ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అందరూ క్షేమంగా బయటపడ్డారు. ఘటన జరిగినప్పటి నుంచి కలెక్టర్ దివాకర టీఎస్, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాత్రంతా చెరువు వద్దే ఉండి పరిస్థితిని పర్యవేక్షించారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ సూచనలు అందించారు. రెస్క్యూ ఆపరేషన్‌ను విజయవంతం చేసిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బందిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి కృషిని, జిల్లా అధికారుల పనితీరును ప్రశంసిస్తూ రెస్క్యూ బృందాలకు ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలిపారు.

కొడంగల్‌లో మూడు రోజుల పాటు సీఎం రేవంత్ పర్యటన

హైదరాబాద్,నవంబర్ 05 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 7, 8, 9 తేదీల్లో తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మెగా రైతు మేళా, పారిశ్రామిక ప్రదర్శనను ప్రారంభించడంతో పాటు రూ.9,053.48 కోట్లతో చేపట్టనున్న 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అలాగే రూ.46.08 కోట్లతో నిర్మించిన 10 ప్రభుత్వ భవనాలను ప్రారంభించనున్నారు.ఈ నెల 7న హకీంపేటలో మెగా రైతు మేళా, పారిశ్రామిక ప్రదర్శనను సీఎం ప్రారంభిస్తారు. రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశమై ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటింగ్ అవకాశాలపై చర్చిస్తారు.

పారిశ్రామికవేత్తలతోనూ సమావేశం కానున్నారు.8న స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమవుతారు. లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ.81 కోట్లతో నిర్మించనున్న పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తారు. రూ.5,060 కోట్ల రేడియల్ రోడ్డు, రూ.2,100 కోట్ల ఎత్తిపోతల పథకం రెండో దశ, రూ.1,410 కోట్లతో 223 బీటీ రహదారుల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. వ్యవసాయ కళాశాల, తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, ఆధునిక బస్టాండ్లు తదితర అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు.

పూర్తయిన పాఠశాలలు, కళాశాలలు, పోలీస్ స్టేషన్లు, ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ భవనాలను కూడా ప్రారంభిస్తారు.పర్యటన చివరి రోజైన 9న హకీంపేటలో భారీ రైతు బహిరంగ సభ నిర్వహించనున్నారు.

ఈ సభకు పది జిల్లాల నుంచి సుమారు 50 వేల మంది రైతులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు సభా ప్రాంగణం, రైతుమేళా, పారిశ్రామిక ప్రదర్శన వద్ద ఏర్పాట్లు ముమ్మరం చేశారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించారు.

ముగిసిన పరిషత్ ఎన్నికల పోలింగ్.. 7న ఓట్ల లెక్కింపు!

- చెదురుమదురు ఘటనల మధ్య ముగిసిన ఓటింగ్.. 21,012 మంది అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో



అమరావతి, నవంబర్ 05 : ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ గురువారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ ప్రక్రియ సాయంత్రం వరకు కొనసాగింది. ఉదయం పలు ప్రాంతాల్లో వర్షాల కారణంగా పోలింగ్ మందకొడిగా సాగినప్పటికీ, మధ్యాహ్నం తర్వాత ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్నవారికి కూడా ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 582 జడ్పీటీసీ, 7,767 ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సుమారు 21,012 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. పోలింగ్ ముగిసే సమయానికి 65 నుంచి 68 శాతం వరకు ఓటింగ్ నమోదై ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. మధ్యాహ్నం 1 గంటకు 30.50 శాతంగా ఉన్న పోలింగ్.. ఆ తర్వాత వేగం పుంజుకుంది. రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల్లోని పలు జిల్లాల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. అయితే కొన్ని గిరిజన, తీర ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైనట్లు సమాచారం. కొన్ని ప్రాంతాల్లో ఉద్రిక్తతలుపోలింగ్ సందర్భంగా పల్నాడు, అనంతపురం, చంద్రగిరి, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఘర్షణలు చోటుచేసుకున్నాయి. రిగ్గింగ్, నకిలీ ఓట్ల ఆరోపణలతో రాజకీయ పార్టీలకు చెందిన వర్గాల మధ్య వాగ్వాదాలు జరిగాయి. కొన్ని చోట్ల కర్రలు, రాళ్లతో దాడులకు పాల్పడినట్లు సమాచారం. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనల కారణంగా కొన్ని ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నప్పటికీ, పోలింగ్ ప్రక్రియ పెద్దగా అంతరాయం లేకుండా ముగిసింది.పోలింగ్ పూర్తయిన వెంటనే అధికారులు అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీళ్లు వేశారు. వాటిని కట్టుదిట్టమైన భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఎన్నికల సంఘం వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో నమోదైన దృశ్యాలను పరిశీలిస్తోంది. ఎక్కడైనా తీవ్రమైన అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే నవంబర్ 6న రీపోలింగ్ నిర్వహించే అవకాశం ఉంది.నవంబర్ 7న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నారు. అనంతరం నవంబర్ 11, 12 తేదీల్లో ఎంపీపీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ల ఎన్నికలు నిర్వహించనున్నారు. దీంతో పరిషత్ ఎన్నికల తుది ఫలితాలపై రాజకీయ పార్టీలతో పాటు అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది.

ఓటర్ల జాబితా సవరణ గడువు పొడిగింపు

● ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియకు అదనపు సమయం

న్యూఢిల్లీ,నవంబర్ 05 : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మరింత విస్తరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హర్యానా, నాగాలాండ్‌తో పాటు ఢిల్లీలో ఈ ప్రక్రియకు సంబంధించిన గడువులను పొడిగించింది. తెలంగాణలో ఓటర్ల నుంచి వచ్చే అభ్యంతరాలు, దరఖాస్తుల పరిష్కారానికి నవంబర్ 26 వరకు గడువు ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్, హర్యానాలో నవంబర్ 20 వరకు, నాగాలాండ్‌లో నవంబర్ 25 వరకు గడువు పొడిగించింది.



మహారాష్ట్రలో అభ్యంతరాలు, దరఖాస్తుల స్వీకరణను డిసెంబర్ 13 వరకు కొనసాగించనున్నారు. ఈ రాష్ట్రాల్లో తుది ఓటరు జాబితాలను నవంబర్ 30న ప్రకటించనున్నారు.ఢిల్లీలో అభ్యంతరాల స్వీకరణ గడువును డిసెంబర్ 25 వరకు పొడిగించగా, తుది ఓటరు జాబితాను డిసెంబర్ 22న విడుదల చేయనున్నారు. ఓటర్ల జాబితాలో అర్హులైన వారందరికీ అవకాశం కల్పించడంతో పాటు అభ్యంతరాలను పరిష్కరించేందుకు ఈ గడువు పొడిగింపు చేపట్టినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది.

ఉట్లపల్లి సమీపంలో తృటిలో తప్పిన పెను ప్రమాదం

వరద ఉధృతిలో కొట్టుకుపోతున్న వ్యక్తిని కాపాడిన పోలీసులు, స్థానికులు.
ప్రాణాలకు తెగించి వరద నీటిలోకి దిగి వ్యక్తిని రక్షించిన వైనం.



నేటి చర్చ :-అశ్వారావుపేటభారీ వర్షాల కారణంగా అశ్వారావుపేట సమీపంలోని పెద్ద చెర్వు కు గండి పడటంతో రోడ్లపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అశ్వారావుపేట మండలం ఉట్లపల్లి సమీపంలో తృటిలో పెను ప్రమాదం తప్పింది. రహదారిపై నుంచి ప్రవహిస్తున్న వరద నీటిని దాటేందుకు ద్విచక్ర వాహనంపై ప్రయత్నించిన ఓ వ్యక్తి అదుపుతప్పి వరద కాలువలో పడిపోయాడు. వరద ప్రవాహం తీవ్రంగా ఉండటంతో బైక్‌తో సహా ఆ వ్యక్తి నీటిలో కొట్టుకుపోవడం అక్కడున్న వారిని ఒక్కసారిగా ఆందోళనకు గురిచేసింది.
అదే సమయంలో సమీపంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులు, అక్కడే ఉన్న స్థానికులు ఈ ఘటనను గమనించి ఏమాత్రం ఆలస్యం చేయకుండా అప్రమత్తమయ్యారు. వరద ప్రవాహం ఉధృతంగా ఉన్నప్పటికీ ప్రాణాలకు తెగించి వరద ప్రవాహంలో కొట్టుకుపోతున్న వ్యక్తిని గుర్తించి తాడుతో పట్టుకుని, అతడిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.
ఈ క్రమంలో ద్విచక్ర వాహనంతో పాటు వరదలో చిక్కుకున్న వ్యక్తిని బయటకు తీసుకొచ్చేందుకు పోలీసులు, స్థానికులు తీవ్రంగా శ్రమించారు.బయటకు తీసుకొచ్చిన వెంటనే బాధితుడికి ప్రాథమిక సహాయం అందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు.పోలీసులు, స్థానికులు సకాలంలో స్పందించి సాహసోపేతంగా రక్షణ చర్యలు చేపట్టకపోయి ఉంటే ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉండేదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వరద నీటిలోకి దిగి ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడిన పోలీసుల సాహసాన్ని, మానవత్వంతో స్పందించిన స్థానికుల చొరవను గ్రామస్తులు అభినందిస్తున్నారు. మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో వాగులు, వంకలు, రహదారులపై వరద నీరు ప్రవహిస్తున్న సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటి ప్రవాహాన్ని దాటే ప్రయత్నాలు చేయవద్దని స్థానికులు సూచిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లోనూ ప్రాణాలకు ముప్పు తెచ్చే సాహసాలకు పాల్పడకుండా సురక్షిత మార్గాలను ఎంచుకోవాలని కోరుతున్నారు.

భార్యను కుర్చీకి కట్టేసి.. నిప్పంటించి హత్య చేసిన భర్త



ఉత్తరప్రదేశ్, కన్నౌజ్ జిల్లా, చిబ్రమౌ పీఎస్ పరిధిలోని జగత్‌పూర్ గ్రామంలో దారుణ ఘటన 11 ఏళ్ల క్రితం సుఖ్బీర్ సింగ్ అలియాస్ మోను(35), సోనమ్‌లకు పెళ్లి.. వీరికి ఇద్దరు పిల్లలు మోను హర్యానాలోని హిసార్‌లో ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు భార్య సోనమ్ జగత్‌పూర్ గ్రామంలోనే ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటోంది ఇటీవల మోను గ్రామానికి తిరిగి రాగా.. భార్య ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడుతుండటాన్ని గమనించాడుదాంతో సోనమ్ వివాహేతర సంబంధం పెట్టుకుందేమోనని మోను అనుమానం పెంచుకున్నాడు ఇదే విషయమై ఇద్దరి మధ్య కొన్ని రోజుల నుంచి తరచూ గొడవలు జరుగుతున్నాయి ఈ క్రమంలోనే.. మోను తీవ్ర కోపాద్రిక్తుడై సోనమ్‌ను కుర్చీకి కట్టేసి, ఆమెకు నిప్పింటించాడు అనంతరం.. తన ఇద్దరు పిల్లలను తీసుకొని, ఘటనా స్థలం నుంచి మోను వెళ్లిపోయాడు స్థానికుల సమాచారంతో.. ఫైర్ సిబ్బంది రంగంలోకి దిగి, మంటలను అదుపు చేశారు మంటలను ఆర్పేందుకు.. తమకు గంటన్నర సమయం పట్టిందని తెలిపిన అధికారులు ఈ ఘటనలో సోనమ్ పూర్తిగా కాలిపోయి.. కేవలం ఎముకలు మాత్రమే మిగిలాయని సమాచారం ఈ ఘటనపై కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేపట్టిన పోలీసు

నర్సింగ్ రంగంలో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



నేటి చర్చ : కొత్తగూడెం: సేవాభారతి తెలంగాణ ఆధ్వర్యంలో జనరల్ డ్యూటీ అసిస్టెంట్ (GDA) కోర్సులో 33వ బ్యాచ్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సేవాభారతి కొత్తగూడెం బాధ్యులు, న్యాయవాది పాండురంగ విఠల్ తెలిపారు.ఆర్థికంగా వెనుకబడిన యువతకు నర్సింగ్, పేషెంట్ కేర్ రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.నాలుగు నెలల పాటు కొనసాగే ఈ కోర్సులో పేషెంట్ కేర్, ప్రాథమిక వైద్య సహాయం, కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర అంశాల్లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం ఆసుపత్రులు, హెల్త్ కేర్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాల కోసం సహకారం అందించనున్నట్లు వివరించారు.పదో తరగతి ఉత్తీర్ణులై, 19 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన సదుపాయాలతో పాటు కోర్సు పూర్తి చేసిన వారికి నూాజ సర్టిఫికెట్ అందజేస్తారని పేర్కొన్నారు.ఆసక్తి గల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాది పాండురంగ విఠల్ కోరారు.మరిన్ని వివరాలకు హైదరాబాద్‌లోని న్యూ బోయినపల్లి సేవాభారతి కార్యాలయాన్ని లేదా 9398312414, 9704387050 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పదవీ విరమణ చేసిన హోంగార్డులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెక్కులు అందజేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్





పోలీస్ శాఖలో విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హోంగార్డుల సేవలను గుర్తిస్తూ, వారికి ప్రభుత్వం మంజూరు చేసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్‌లో భాగంగా హోంగార్డులు నరసింహులు, వెంకయ్యలకు ఒక్కొక్కరికి రూ. 1.30 లక్షల చొప్పున మంజూరైన చెక్కులను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ గారు ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో హోంగార్డుల సేవలు ఎంతో విలువైనవని, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ విధి నిర్వహణలో వారు అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా వారి సంక్షేమానికి పోలీస్ శాఖ ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వం తరఫున వారికి అందాల్సిన ఆర్థిక ప్రయోజనాలు సకాలంలో అందేలా శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సైదులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై పోలీసులు నిఘా

జిల్లా వ్యాప్తంగా రాత్రి ఆకస్మిక తనిఖీలు.
షీటర్ల ప్రస్తుత కార్యకలాపాలు , కదలికలపై ఆరా.
నేరాలకు దూరంగా ఉంటూ, సత్ప్రవర్తనతో జీవించాలని కౌన్సెలింగ్.
ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లే.
జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

బుధవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల ఇళ్లను, వారి కదలికలను పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా వారి ప్రస్తుత కార్యకలాపాలు, జీవన విధానం, కదలికలపై ఆరా తీసి ,భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నేర ప్రవృత్తికి దూరంగా ఉంటూ, సత్ప్రవర్తనతో జీవించాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజా జీవనానికి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే హెచ్చరించారు.



రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని, ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.
భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నేరాలకు దూరంగా ఉంటూ, సత్ప్రవర్తనతో జీవిస్తున్న వారిని గుర్తించి నిబంధనల ప్రకారం



షీట్ల తొలగింపునకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
పోలీస్ అధికారులు సూచించిన సమయాల్లో సంబంధిత వ్యక్తులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌కు హాజరుకావాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై బైండోవర్ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలో శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారని, నేరాలకు పాల్పడే వారు ఎంతటివారైనా చట్టపరంగా కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఎస్పీ గారు హెచ్చరించారు.

బేతుపల్లి చెరువు కథ సుఖాంతం ...

అందరూ సేఫ్....
బేతుపల్లి చెరువును సందర్శించిన మంత్రి తుమ్మల ...
రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎస్డిఆర్ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ మరియు ఫైర్ సిబ్బందికి నా ప్రత్యేక ధన్యవాదాలు ...

రాత్రి నుంచి ఇక్కడ సంఘటనను పర్యవేక్షించిన జిల్లా ఉన్నతాధికారులకు మరియు స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమై దయానంద్ గారికి అభినందనలు .
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఈరోజు ఉదయం సత్తుపల్లి మండల పరిధిలోని బేతుపల్లి చెరువు వద్ద ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ మరియు ఫైర్ సిబ్బందిని కలుసుకొని వారిని అభినందించారు. నిన్న సాయంత్రం ఎనిమిది మంది మత్స్యకారులు చిక్కుకొనగా వారిని రక్షించేందుకు వెళ్లిన ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాల పడవ బోల్తా పడిన సంఘటన విధితమే....వాళ్లందరిని క్షేమంగా ఒడ్డుకి చేర్చిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మరియు ఎస్ డి ఆర్ ఎఫ్



బృందాలను మరియు ఫైర్స్ సిబ్బందిని మంత్రి తుమ్మల అభినందించారు. నిన్న సాయంత్రం నుంచి బేతుపల్లి చెరువు వద్ద ఉండి ఈ దుర్ఘటనను పర్యవేక్షించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉన్నతాధికారులకు మరియు స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమై దయానంద విజయ్ కుమార్ గారికి మంత్రి తన



ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాత్రి వేళ అయినా చిమ్మ చీకటిలో ఈ 16 మంది సురక్షితంగా బయటికి రావటం ఆనందాన్ని కలిగించిందని మంత్రి తుమ్మల తెలిపారు. జరిగిన సంఘటన నిన్న సాయంత్రం నుంచి మంత్రి తుమ్మల స్వయంగా పర్యవేక్షించి అధికారులకు మరియు స్థానిక శాసన సభ్యురాలు తో మంత్రి తుమ్మల నిరంతరం పర్యవేక్షించారు.

బేతుపల్లి చెరువు వరద ఉధృతిలో చిక్కుకున్న 10 మంది ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 9 మంది మత్స్యకారులను సురక్షితంగా రక్షించిన సహాయక బృందాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఎస్పీ కార్యాలయం ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్, కలెక్టర్ దివాకర్ టిఎస్ సమయస్ఫూర్తి, సమర్థవంతమైన పర్యవేక్షణతో విజయవంతమైన సహాయక చర్యలు
సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువులో వరద ఉధృతిలో చిక్కుకున్న 9 మంది మత్స్యకారులను రక్షించేందుకు వెళ్లిన ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది బోట్లు వరద ప్రవాహంలో చిక్కుకున్నాయి. ఈ ఘటనలో 10 మంది ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 9 మంది మత్స్యకారులు ప్రమాదంలో చిక్కుకున్నారు.సమాచారం అందుకున్న వెంటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. సమయస్ఫూర్తితో అదనపు సహాయక బృందాలను రంగంలోకి దించి, వివిధ శాఖల మధ్య సమన్వయం ఏర్పాటు చేసి వరద ఉధృతిలో చిక్కుకున్న వారందరినీ సురక్షితంగా ఒడ్డుకు చేర్చేందుకు చర్యలు చేపట్టారు.జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ కూడా సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.



సహాయక చర్యల పురోగతిని తెలుసుకుని, అవసరమైన సూచనలు చేస్తూ అధికారులకు మార్గనిర్దేశం చేశారు.
సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్న వారిని సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అందరూ సురక్షితంగా బయటపడటంతో పోలీసు శాఖ, ప్రభుత్వ యంత్రాంగం, వారి కుటుంబ సభ్యులు ఊరట చెందారు. ఈ



సందర్భంగా సహాయక చర్యల్లో పాల్గొన్న పోలీసు, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.
ప్రాణాలను కాపాడడంలో పోలీసు శాఖ చూపిన చొరవ, ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్, కలెక్టర్ దివాకర్ టిఎస్ సమయస్ఫూర్తితో కూడిన పర్యవేక్షణ, వివిధ శాఖల మధ్య సమన్వయంతో సహాయక చర్యలు విజయవంతంగా ముగిసాయి.

రాయగుడా అడవిలో భారీ జూదంపై పోలీసుల పంజా

156 మందిపై FIR, రూ.20 లక్షలు, 47 కార్లు సీజ్..
కోడి పందేల ముసుగులో లక్షల జూదం..
బీజాపూర్ పోలీసుల మెరుపు దాడి,
156 మంది బుక్..
ఏపీ, తెలంగాణ నుండి వచ్చి చిక్కిన వైనం..
బస్తర్ లో జూదంపై ఉక్కుపాదం - మూర్గా బజార్ పేరుతో జూదం, 156 మందిపై కేసులు..

బీజాపూర్ జిల్లా భద్రకాళి పోలీస్ స్టేషన్ పరిధి రాయగుడా గ్రామ అడవిలో మూర్గా బజార్ ముసుగులో లక్షల రూపాయల జూదం జరుగుతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. మూర్గా లడాయి పేరుతో డబ్బులు పందెం కాస్తూ అక్రమ జూదం నిర్వహిస్తున్నట్లు తేలడంతో ఎస్పీ ఉమేష్ ప్రసాద్ గుప్తా మార్గదర్శకత్వంలో ప్రణాళిక రూపొందించారు. అదనపు ఎస్పీ



రాహుల్
బన్సల్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, అడవిని నాలుగు వైపుల నుండి గుట్టుచప్పుడు కాకుండా చుట్టుముట్టి మెరుపు దాడి చేశారు. ఈ ఆకస్మిక దాడితో అక్కడ తొక్కిసలాట,గందరగోళం నెలకొంది. అడవిలో రంగురంగుల టెంట్లు, కుర్చీలు వేసి వందల మంది గుమిగూడిన వీడియో, నగదు కట్టల ఫోటోలు పోలీసులకు కీలక ఆధారాలుగా లభించాయి. సంఘటనా స్థలంలో పట్టుబడిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల తెలుగు వారు 156 మంది వ్యక్తులపై భద్రకాళి పోలీస్ స్టేషన్‌లో నేర సంఖ్య 06/2026గా కేసు నమోదు చేశారు.వీరిపై ఛత్తీస్‌గఢ్ జూదా ప్రతిషేధ్ అధినియం సెక్షన్ 3(2), సార్వజనిక్ డ్యూత్ అధినియం సెక్షన్ 4, 13 కింద చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తులో రూ.20,01,200 నగదు, 47 నాలుగు చక్రాల వాహనాలు, 12 మొబైల్ ఫోన్లు ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న సొత్తును కేసులో భాగంగా జప్తు చేశారు. ఈ చర్యను అక్రమ జూద కార్యకలాపాలపై పోలీసుల ఉక్కుపాదంగా భావిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర సరియద్దు వాజేడు మండలం టేకులగూడెం గ్రామం బోర్డర్ నుండి పుంజుల అంగడి పందెం రాయుళ్ళు వెళ్లాలంటే మళ్ళీ ఇలాంటి కేసులలో ఇరుకుంటామని భయపడుతున్నారు.

నకిలీ వినియోగదారుల సేవా కేంద్రాలు, పెట్టుబడి మోసాలు, తెరను పంచుకునే యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి -- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

"మీ డబ్బు -- మీ క్లిక్ -- మీ ఎంపిక" నినాదంతో నవంబర్ నెల మొత్తం జిల్లా వ్యాప్తంగా సైబర్ అవగాహన కార్యక్రమాలు

నేటి చర్చ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సైబర్ ఆర్థిక నేరాలను అరికట్టి ప్రజల్లో సురక్షితమైన డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంపొందించేందుకు నవంబర్ నెల మొత్తం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా "మీ డబ్బు -- మీ క్లిక్ -- మీ ఎంపిక" అనే నినాదంతో ప్రత్యేక సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ నేరాల నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు నిత్యం కొత్త పద్ధతుల్లో ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేస్తున్నారని, ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నకిలీ వినియోగదారుల సేవా కేంద్రాల నంబర్లు, అధిక లాభాలు వస్తాయని ఆశ చూపే పెట్టుబడి పథకాలు, తెరను పంచుకునే యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఓటీపీ, యూపీఐ పిన్, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు.ఎవరైనా సైబర్ ఆర్థిక మోసానికి గురైనట్లయితే వెంటనే 1930 సైబర్ నేరాల సహాయ నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా ఎఎఎ.ఎఎవతీఎతీఅఎవ.స్రశేజ.అఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెల్ సీఐ నరేష్, టేకులపల్లి సీఐ సత్యనారాయణ, ఎస్సై జుబేదా బేగం, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.



బాలికల భద్రత, సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించాలి

సురక్ష పోలీసు కళాబృందం, షీ టీమ్స్, AHTU సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం





మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్‌తేదీ: 05-11-2026.జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు గురువారం అడ్డాకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సురక్ష పోలీసు కళాబృందం, షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (AHTU) సంయుక్త ఆధ్వర్యంలో బాలికల భద్రత, మహిళల రక్షణ, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డాకల్ ఎస్ఐ మురళి మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి సారించి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని, టీనేజ్ వయసులో అనవసర ఆకర్షణలకు లోనుకాకుండా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని, అలాంటి ఘటనలు గుర్తిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని తెలిపారు.విద్యార్థినులకు గుడ్ టచ్--బ్యాడ్ టచ్, పోక్సో చట్టం--2012, సైబర్ భద్రత, సోషల్ మీడియా వినియోగంపై అవగాహన కల్పించారు. అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్టులు, వీడియో కాల్స్, వ్యక్తిగత ఫొటోల షేరింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ వేధింపులు, బెదిరింపులు ఎదురైతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు 1930 లేదా 112 నంబర్లకు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని వివరించాంఅదేవిధంగా బాలికలు ఆత్మవిశ్వాసంతో వ్యవహరించాలని, అనుచిత ప్రవర్తనను ధైర్యంగా తిరస్కరించాలని, అవసరమైన సమయంలో సహాయం కోరడానికి వెనుకాడకూడదని సూచించారు. మహిళలు, బాలికలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా షీ టీమ్ హెల్ప్‌లైన్ 8712659365 ను సంప్రదించాలని తెలిపారు.మానవ అక్రమ రవాణా, అక్రమ దత్తత వంటి నేరాలపై అవగాహన కల్పిస్తూ, మహిళా హెల్ప్ డెస్క్, అత్యవసర పోలీసు సేవల గురించి వివరించారు. బాధితులు లేదా అనుమానాస్పద ఘటనల సమాచారం తెలిసినవారు AHTU నంబర్ 8712680066 ద్వారా సహాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి విజయలక్ష్మి, అధ్యాపకులు, అడ్డాకల్ పోలీస్ సిబ్బంది జనార్ధన్ హెచ్‌సీ, రాహుల్ కుమార్ పీసీ, చెన్నయ్య, షీ టీమ్ ఏఎస్ఐ శ్రీమతి జయరాణి, AHTU ఏఎస్ఐ శ్రీమతి సక్రిబాయి, హెచ్‌సీ శ్రీమతి జ్యోతి, పోలీసు కళాబృందం సభ్యులు డి. రాములు హెచ్‌సీ, బాల్‌రాజ్, విద్యార్థినులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో అక్రమ ఫైనాన్స్ ముఠా గుట్టురట్టు.. మరో నలుగురు అరెస్ట్!





అప్పుల పేరుతో భారీ మోసం! ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలను లక్ష్యంగా చేసుకుని అధిక వడ్డీలతో వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు.

నీపీ బి. సుమతి పర్యవేక్షణలో ఆపరేషన్! ఎస్ఓటీ ఎల్బీనగర్ జోన్, ఎల్బీనగర్ పోలీసుల సంయుక్త చర్య.అక్రమ ఫైనాన్షియర్లకు పోలీసుల వార్నింగ్! అధిక వడ్డీలు, బలవంతపు వసూళ్లు, ఖాళీ చెక్కుల దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



చర్చ, జగిత్యాల: జిల్లాలోని ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాలకు నియామక తేదీ నుంచి, ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కావెంజర్లకు జూన్ నెల నుంచి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్‌యూపీటీఎస్) జిల్లా శాఖ నాయకులు కోరారు.ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాముకు జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, నేదరి లక్ష్మణ్ వినతిపత్రం అందజేశారు. నెలల తరబడి వేతనాలు అందక సిబ్బంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెండింగ్ వేతనాలను తక్షణమే మంజూరు చేసి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల రాజేంద్రప్రసాద్, గౌరవాధ్యక్షులు అలకట్ట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల హక్కుల పరిరక్షణ కొరకై లీగల్ ఎయిడ్ క్లినిక్

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్



నేటి చర్చ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.వృద్ధుల హక్కుల పరిరక్షణకు, వారికి న్యాయ సహాయం అందించడానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ఈరోజు కొత్తగూడెంలోని ఆర్.డి.ఓ. కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ న్యాయ సహాయ కేంద్రం ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్.ఈ సందర్భంగా కార్యదర్శి గారు మాట్లాడుతూ, వృద్ధులు తమ హక్కులను తెలుసుకోవాలని, ఆస్తి సంబంధిత సమస్యలు, పిల్లల ద్వారా నిర్లక్ష్యం, పోషణ మరియు సంరక్షణకు సంబంధించిన సమస్యలు ఎదురైనప్పుడు వారికి న్యాయ సలహాలు మరియు న్యాయ సహాయం అందించబడుతుందని తెలిపారు. వృద్ధులు గౌరవప్రదమైన, సురక్షితమైన జీవితాన్ని గడిపేలా వారికి అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్స్ పావని, సాహితి, =ణూ ఆఫీస్ డిప్యూటీ ూూ. ూ లక్ష్మణ్, పారా లీగల్ వాలంటీర్స్ భారతి, రాజకుమారి, జానకిరామ్, వీరభద్రం మరియు లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.

బేతుపల్లి చెరువు ప్రమాద బాధితులను కాపాడిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలకు అభినందనలు

దమ్మపేట మండలంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిగారు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు





రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గారు ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు ఉన్నతాదికారులతో కలిసి వివిధ ప్రాంతాల్లో పర్యటించారుముందుగా సత్తుపల్లి నియోజకవర్గం సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువులో చేపల వేటకు వెళ్లి వరదలో చిక్కుకున్న జాలర్లను రక్షించేందుకు వెళ్లిన ఎన్‌డీఆర్ఎఫ్ బృందాల పడవలు ప్రమాదానికి గురైన నేపథ్యంలో సహాయక చర్యలు చేపట్టి 11 మంది పోలీసులను సురక్షితంగా కాపాడిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలను చెరువు వద్ద అభినందించారు అనంతరం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలో మురసు తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న చెరువులు వాగులు రహదారులు మరియు పంట పొలాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు అధికారులతో కలిసి పరిశీలించారు తుఫాన్ కారణంగా జరిగిన నష్టాన్ని సమీక్షించి ప్రజలకు మరియు రైతులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు

మాదకద్రవ్యాల నియంత్రణకు జిల్లావ్యాప్తంగా గంజాయి స్పెషల్ డ్రైవ్

మాదకద్రవ్యాల నియంత్రణకు జిల్లావ్యాప్తంగా గంజాయి స్పెషల్ డ్రైవ్
తెల్లవారుజామున 5 గంటల నుండి 90 మంది అనుమానితుల ఇళ్లలో తనిఖీలు
యూరిన్ డ్రగ్ టెస్టుల ద్వారా 57 మంది గంజాయి సేవించినట్లు నిర్ధారణ
గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యం
మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై నిరంతర నిఘా -- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్





ఆదిలాబాద్ జిల్లా,నవంబర్ 05 :--జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం తెల్లవారుజామున 5 గంటల నుండి జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రత్యేక గంజాయి తనిఖీ డ్రైవ్ నిర్వహించారు. ఆదిలాబాద్, ఉట్నూర్ పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో గంజాయి సేవిస్తున్నట్లు అనుమానం ఉన్న వ్యక్తులు, గతంలో మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా కార్యకలాపాల్లో పాల్గొన్న వ్యక్తుల ఇళ్లలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా జిల్లావ్యాప్తంగా మొత్తం 90 మందిని తనిఖీ చేయగా, ప్రత్యేక డ్రగ్ టెస్టింగ్ కిట్లు, యూరిన్ టెస్టుల ద్వారా 57 మంది గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయింది. జిల్లాలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టడంతో పాటు మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించే లక్ష్యంతో ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక నిఘా, ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని ఎస్పీ తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే 8712659973 నంబర్‌కు వాట్సాప్ ద్వారా తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. మాదకద్రవ్యాల రహిత జిల్లానే లక్ష్యం.. యువత భవిష్యత్తే మా బాధ్యత.

భీమ్‌రెడ్డి కేసులో ఇళ్లు,భూముల అటాచ్‌మెంట్ లంచంగా ఇచ్చినట్లు ఆరోపణలున్న రెండు ఇళ్లు, ఇన్నోవా కారు స్వాధీనానికి చర్యలు,నాలుగు వ్యవసాయ భూములపైనా ఆదాయపు పన్ను శాఖ ఆంక్షలు



హైదరాబాద్: పోలీసు అధికారి సంకిరెడ్డి భీమ్‌రెడ్డి, ఆయన భార్యకు సంబంధించిన బినామీ ఆస్తుల వ్యవహారంలో ఆదాయపు పన్ను శాఖ మరిన్ని ఆస్తులను గుర్తించింది. అధికారికంగా చేసిన మేళ్లకు ప్రతిఫలంగా ఇచ్చినట్లు ఆరోపణలున్న రెండు ఇళ్లు, వివాదాల పరిష్కారంలో సహకరించినందుకు అందించినట్లు భావిస్తున్న ఇన్నోవా కారు సహా పలు ఆస్తులను తాత్కాలికంగా అటాచ్ చేసింది. ఆదాయపు పన్ను శాఖలోని బినామీ ఆస్తుల నిరోధక విభాగం (బీపీయూ) నవంబరు 3న మూడు ఉత్తర్వులు జారీ చేసింది.

పటాన్‌చెరు పరిధిలోని ముత్తంగిలో రెండు ఇళ్లు, మొగుడంపల్లిలో 3.20 ఎకరాల విస్తీర్ణంలో నాలుగు వ్యవసాయ భూములు, టయోటా ఇన్నోవా క్రిస్టా కారు ఈ జాబితాలో ఉన్నాయి. రిజిస్ట్రేషన్ పత్రాల్లో పేర్కొన్న ధరలు, వాహనం విలువ ప్రకారం వీటి మొత్తం విలువ రూ.59.4 లక్షలు. ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం స్థిరాస్తుల విలువ పలుకోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. హైదరాబాద్ బీపీయూ ఈ ఆస్తులపై అటాచ్‌మెంట్ ఉత్తర్వులు ఇచ్చింది.

అధికారికంగా చేసిన మేళ్లకు ప్రతిఫలంగా ఇళ్లు

ఆదాయపు పన్ను శాఖ దర్యాప్తు ప్రకారం.. జీపీఆర్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ 2023 జులైలో ముత్తంగిలోని బృందావన్ గార్డెన్స్‌లో రెండు ఇళ్లను పోతుగంటి ఇంద్రకరణ్‌రెడ్డి పేరుతో బదిలీ చేసింది. ఇందుకు ఎలాంటి డబ్బు తీసుకోలేదు. ఒక్కో ఇల్లు 200 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. రిజిస్ట్రేషన్ పత్రాల్లో ఒక్కోదాని విలువ రూ.14.2 లక్షలుగా పేర్కొన్నారు.

పటాన్‌చెరు సబ్‌డివిజనల్ పోలీసు అధికారిగా (ఎస్‌డీపీవో) పనిచేసిన సమయంలో భీమ్‌రెడ్డి చేసిన మేళ్లకు ప్రతిఫలంగానే ఈ ఇళ్లు ఇచ్చారని ఆదాయపు పన్ను శాఖ ఆరోపించింది. సంస్థకు వ్యతిరేకంగా వచ్చిన ఫిర్యాదులపై కేసులు నమోదు చేయకపోవడం, సంస్థకు సంబంధించిన వివాదాల పరిష్కారంలో సహకరించడం వంటి పనులు చేసినట్లు పేర్కొంది.

జీపీఆర్ హౌసింగ్ డైరెక్టర్ జి.కల్యాణ్‌బాబు ఇచ్చిన వాంగ్మూలాన్ని అధికారులు ఈ కేసులో ప్రస్తావించారు. కృతజ్ఞతగా ఆ ఇళ్లను ఇచ్చినట్లు ఆయన చెప్పారని పేర్కొన్నారు. భీమ్‌రెడ్డి సూచన మేరకే ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు తన పేరును ఉపయోగించుకునేందుకు అంగీకరించినట్లు ఇంద్రకరణ్‌రెడ్డి ఒప్పుకొన్నారని తెలిపారు. విద్యుత్తు కనెక్షన్లకు సంబంధించిన రికార్డులను కూడా అధికారులు ఆధారాలుగా తీసుకున్నారు.

హోంగార్డు పేరుతో 3.20 ఎకరాల భూమి

మొగుడంపల్లిలోని నాలుగు వ్యవసాయ భూములను హోంగార్డు లక్ష్మణ్ నాయక్ పేరుతో రిజిస్ట్రేషన్ చేశారు. వీటి విలువను పత్రాల్లో రూ.8.9 లక్షలుగా పేర్కొన్నారు. ఈ భూముల అసలు లబ్ధిదారుల్లో భీమ్‌రెడ్డి ఒకరని ఆదాయపు పన్ను శాఖ గుర్తించింది.

అధికారిక మేళ్లకు ప్రతిఫలంగా ఇన్నోవా

యాపిల్ ఎంటర్‌ప్రైజెస్ యజమాని ఆలూరి సురేష్ పోలీసు అధికారి భీమ్‌రెడ్డికి టయోటా ఇన్నోవా క్రిస్టా కారును అందించినట్లు బీపీయూ ఆరోపించింది. ప్రమాదాలకు సంబంధించిన వివాదాల్లో సహకరించినందుకు ప్రతిఫలంగా ఈ వాహనాన్ని ఇచ్చినట్లు పేర్కొంది.

అటాచ్‌మెంట్ ఉత్తర్వుల్లో కారు విలువను రూ.22 లక్షలుగా చూపారు..!

2024 చివరి నుంచి ఈ వాహనాన్ని భీమ్‌రెడ్డి ఒక్కరే వినియోగిస్తున్నట్లు దర్యాప్తు అధికారులు ఆరోపించారు

సెల్లార్ దారి కోసం సిసి రోడ్డుకు ఎసరు..?

ప్రజాప్రతినిధి నిర్వాకంపై విమర్శలు
. ప్రజాధనం ఎవరి అవసరాలకు?





చర్చ, జగిత్యాల: ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు కల్పించాల్సిన బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులే రోడ్లను తవ్విస్తే ఎలా అని స్థానికులు అంటున్నారు.

ఓ భవనంలోని సెల్లార్‌కు దారి కల్పించేందుకు ఇప్పటికే నిర్మించిన సీసీ రోడ్డును తవ్వేసిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రజల రాకపోకలకు ఉపయోగపడాల్సిన రహదారిని వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా మార్చుకోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాధనంతో నిర్మించిన సీసీ రోడ్లను కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉంటుంది. అలాంటిది సెల్లార్‌లోకి వాహనాలు వెళ్లేందుకు వీలుగా రోడ్డును తవ్వాల్సిన అవసరం ఏమొచ్చిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కరీంనగర్ రోడ్డులోని తెలంగాణ వైన్స్ పక్క గల్లి లో ఓ బిరియాని అమ్మే దుకాణం వెనుక రోడ్డులో నెలకొన్న ఈ పనులకు సంబంధిత మున్సిపల్ అధికారుల అనుమతి ఉందా అన్న ప్రశ్న తలెత్తుతోంది. రోడ్డు తవ్వకానికి సాంకేతికంగా అనుమతించారా అన్న అనుమానాలు స్థానికంగా వ్యక్తం అవుతున్నాయి. నిబంధనల ప్రకారం రోడ్డు పునరుద్ధరణ బాధ్యత ఎవరిది? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

ఒకవైపు పట్టణంలో రహదారుల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం నిధులు వెచ్చిస్తుంటే, మరోవైపు వ్యక్తిగత అవసరాల కోసం ప్రజా రహదారులను తవ్వడం ఎంతవరకు సమంజసమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. రోడ్డు తవ్వకం వల్ల భవిష్యత్తులో రాకపోకలకు, డ్రైనేజీ వ్యవస్థకు ఇబ్బందులు తలెత్తే అవకాశం కూడా లేకపోలేదని స్థానికులు అంటున్నారు.

నిబంధనలు అందరికీ సమానమేనా?

సాధారణ ప్రజలు చిన్నపాటి నిర్మాణ పనులు చేపట్టినా అనుమతులు, నిబంధనల పేరుతో ప్రశ్నించే అధికారులు.. ప్రజాప్రతినిధుల విషయంలోనూ అదే నిబంధనలు అమలు చేస్తారా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, రోడ్డు తవ్వకానికి అనుమతులు ఉన్నాయా లేదా అన్నది వెల్లడించడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా జరిగి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజా అవసరాల కోసం నిర్మించిన రహదారులు వ్యక్తిగత అవసరాలకు వేదిక కాకూడదన్నదే ప్రజల అభిప్రాయం.

తుఫాన్ నష్టంపై క్షేత్రస్థాయిలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

నష్టపోయిన ప్రతి రైతుకూ తక్షణ పరిహారం చెల్లించాలి.
రూ.3.5 కోట్లతో నిర్మించిన పెద్దవాగు రింగుబండ్‌కు తుఫాన్‌కే గండి.
నిర్మాణ నాణ్యతపై సమగ్ర విచారణ జరపాలి.













నేటి చర్చ :- అశ్వారావుపేట.మురసు తుఫాన్ ప్రభావంతో అశ్వారావుపేట నియోజకవర్గంలో రైతులు, ప్రజలకు జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించారు. వరదలకు దెబ్బతిన్న పంట పొలాలు, గండ్లు పడిన చెరువులు, కొట్టుకుపోయిన రహదారులను పరిశీలించి బాధిత రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పంట నష్టంపై సమగ్ర సర్వే నిర్వహించి బాధిత రైతులందరికీ తక్షణమే పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం

తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతిని రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెచ్చా నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులకు పంట చేతికొచ్చే సమయంలో తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేసి, అర్హులైన ప్రతి రైతుకూ ఎలాంటి జాప్యం లేకుండా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

దెబ్బతిన్న రహదారులు, చెరువుల పరిశీలన

అచ్యుతాపురం చిన్నయ్యకట్టు చెరువుకు గండి పడటంతో రహదారి పూర్తిగా కొట్టుకుపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడారు. వెంటనే మరమ్మతులు చేపట్టి రహదారిని పునరుద్ధరించాలని సూచించారు.

అలాగే పాతనారంవారిగూడెం నుంచి గుర్రాల చెరువుకు వెళ్లే మార్గంతో పాటు, పాతనారంవారిగూడెం నుంచి మొద్దులమడకు వెళ్లే రహదారులు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు.

ఈ మార్గాలపై ఆధారపడే రైతులు, గ్రామస్థుల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని కోరారు.

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని దొంతికుంట చెరువు వద్ద గండిపడటంతో నష్టపోయిన రైతులను పరామర్శించి పంట నష్టం, ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నారాయణపురంలోనూ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

రూ.3.5 కోట్ల రింగుబండ్ నిర్మాణంపై విచారణ జరపాలి

గుమ్మడిపల్లి పెద్దవాగు ప్రాజెక్టు వద్ద రూ.3.5 కోట్ల వ్యయంతో నిర్మించిన రింగుబండ్‌కు గండి పడిన ప్రాంతాన్ని మెచ్చా పరిశీలించారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన రింగుబండ్ ఒక్క తుఫాన్ ప్రభావానికే దెబ్బతినడం నిర్మాణ నాణ్యతపై అనేక అనుమానాలకు తావిస్తోందని వ్యాఖ్యానించారు. ఈ నిర్మాణం వల్ల రైతులకు కలిగిన ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు.

ప్రజాధనంతో చేపట్టిన పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అన్నది తేల్చాలని, నిర్మాణ పనులపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

పనుల నాణ్యతను పర్యవేక్షించాల్సిన అధికారులు బాధ్యతగా వ్యవహరించారా లేదా అన్నది పరిశీలించాలన్నారు. సరైన ప్రణాళిక, ముందస్తు జాగ్రత్తలు లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.

ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రకృతి విపత్తుల సమయంలో హడావుడిగా పర్యటనలు చేయడం కంటే ముందస్తు చర్యలు తీసుకోవడం ముఖ్యమన్నారు. రైతుల పంటలు, ప్రజల ఆస్తులు, ప్రభుత్వ నిధులను కాపాడాల్సిన బాధ్యత పాలకులు, అధికారులపై ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దెబ్బతిన్న రహదారులు, చెరువులకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని, పంట నష్టాన్ని పారదర్శకంగా అంచనా వేసి బాధిత రైతులందరికీ తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

ఈ పర్యటనలో మాజీ జెడ్పీటీసీ జూపల్లి రమణారావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, మోహన్ రెడ్డి, యుఎస్ ప్రకాశ్ రావు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మురుసు తుఫాన్ బీభత్సం.. అన్నదాతకు కన్నీటి కష్టాలు!

చెరువులకు భారీ గండ్లు.. వందలాది ఎకరాల్లో నీట మునిగిన పంటలు.
2 వేల ఎకరాల వరి.. 1,300 ఎకరాల మిరుము పంటకు నష్టం - పెట్టుబడులు నీటిపాలు.











నేటి చర్చ :-అశ్వారావుపేట.మురుసు తుఫాన్ అశ్వారావుపేట మండల రైతాంగంపై తీవ్ర ప్రభావం చూపింది. తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మండలంలోని చెరువులు, వాగులు పొంగిపొర్లడంతో పంట పొలాలు జలమయమయ్యాయి. పలుచోట్ల చెరువుల కట్టలకు గండ్లు పడటంతో వరద నీరు ఒక్కసారిగా పంట పొలాల్లోకి చేరి వందలాది ఎకరాల్లో పంటలను ముంచెత్తింది. నెలల తరబడి కష్టపడి సాగు చేసిన పంటలు కళ్లముందే నీటిపాలవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. పెట్టిన పెట్టుబడులు తిరిగి వస్తాయో రావోనన్న ఆందోళనతో అన్నదాతలు కన్నీటిపర్యంతమవుతున్నారు.

మండలంలోని ఊట్లపల్లి సమీపంలో ఉన్న వెంకమ్మ చెరువుకు భారీ గండి పడటం ఈ ప్రాంత రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. గత నాలుగు దశాబ్దాల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చెరువుకు ఈ స్థాయిలో గండి పడటంతో భారీగా వరద నీరు దిగువ ప్రాంతాల్లోకి ప్రవహించింది. దీంతో చెరువు కింద సాగులో ఉన్న వందలాది ఎకరాల వరి పంట నీట మునిగింది. చేతికందే దశలో ఉన్న పంటలు వరద ప్రవాహానికి దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. చెరువుకు గండి పడటంతో భవిష్యత్తులో సాగునీటి పరిస్థితి ఎలా ఉంటుందోనని కూడా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు దొంటికుంట చెరువు పరిసర ప్రాంతాల్లోనూ వరద బీభత్సం సృష్టించింది. చెరువు నుంచి ఉధృతంగా ప్రవహించిన నీరు దిగువ ప్రాంతాల్లోని వ్యవసాయ భూములను ముంచెత్తింది. వరి పంటలతో పాటు పామాయిల్ తోటలు సైతం వరద ప్రభావానికి గురయ్యాయి. మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణం పేరుతో చేపట్టిన పనులు, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తాము ఈ పరిస్థితిని ఎదుర్కోవాల్సి వచ్చిందని రైతులు ఆరోపిస్తున్నారు. చెరువు పరిస్థితి, నీటి ప్రవాహానికి సంబంధించిన సమస్యలపై గతంలో పలుమార్లు ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన చర్యలు తీసుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఇంతటి నష్టం జరిగేది కాదని బాధిత రైతులు అభిప్రాయపడుతున్నారు.

2 వేల ఎకరాల్లో వరి.. 1,300 ఎకరాల్లో మిరుము నష్టం

వ్యవసాయ శాఖ అధికారుల ప్రాథమిక అంచనాల ప్రకారం అశ్వారావుపేట మండలంలో సుమారు 2 వేల ఎకరాల్లో వరి పంట, 1,300 ఎకరాల్లో మిరుము పంట, 50 ఎకరాల్లో మిర్చి పంటతో పాటు మరో 200 ఎకరాల్లో ఇతర పంటలు దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. భారీ వర్షాలు, చెరువులకు పడిన గండ్లు, పొలాల్లో నిలిచిపోయిన వరద నీరు పంట నష్టానికి ప్రధాన కారణాలుగా మారాయి. ప్రస్తుతం వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పంట నష్టాన్ని పరిశీలిస్తున్నారు. ప్రాథమిక అంచనాల అనంతరం పూర్తిస్థాయి నష్టం వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

పరిహారం కోసం రైతుల ఎదురుచూపులు

ఒకవైపు సాగు పెట్టుబడులు, మరోవైపు ప్రకృతి విపత్తుతో పంట నష్టం రైతులను ఆర్థికంగా కుంగదీస్తోంది. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, కూలీల ఖర్చుల కోసం అప్పులు చేసి సాగు చేసిన రైతులకు తుఫాన్ రూపంలో కోలుకోలేని దెబ్బ తగిలింది. పంటలు నీట మునగడంతో అప్పులు ఎలా తీర్చాలి, కుటుంబాలను ఎలా పోషించుకోవాలన్న ఆందోళన వారిని వెంటాడుతోంది.ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టాన్ని పారదర్శకంగా అంచనా వేయాలని, నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి నిబంధనల ప్రకారం పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. అదే విధంగా వెంకమ్మ చెరువు, దొంటికుంట చెరువులకు ఏర్పడిన గండ్లను శాశ్వత ప్రాతిపదికన పూడ్చి, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దొంటికుంట చెరువు విషయంలో రైతులు చేస్తున్న ఆరోపణలపై ఇరిగేషన్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రకృతి ప్రకోపంతో ఇప్పటికే నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎంత త్వరగా అండగా నిలుస్తుంది? చెరువుల మరమ్మతులు, పంట నష్టపరిహారం విషయంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఇప్పుడు మండల రైతాంగంలో చర్చనీయాంశంగా మారింది.

గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లవద్దు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS

...మల్టీ లెవల్ మార్కెటింగ్ స్కీముల పేరుతో అధిక లాభాల ఆశ చూపే మోసగాళ్ల పట్ల జాగ్రత్త
...ప్రజల అప్రమత్తతే సైబర్ నేరాలకు అడ్డుకట్ట.



నారాయణపేట: ప్రజల బలహీనతలు, అత్యాశను ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ కొత్తకొత్త పద్ధతుల్లో ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారని, ముఖ్యంగా మల్టీ లెవల్ మార్కెటింగ్ (మీవీ), గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో అధిక లాభాలు వస్తాయని ఆశ చూపే మోసపూరిత స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.

తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని, తమ కింద ఎక్కువ మంది ఏజెంట్లను చేర్చితే భారీ కమీషన్లు, రివార్డులు, పాయింట్లు అందిస్తామని కొందరు మోసగాళ్లు ప్రజలను ఆకర్షిస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఇలాంటి గొలుసుకట్టు వ్యాపారాల ద్వారా ప్రజల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు సేకరించి, చివరకు పెట్టుబడి పెట్టిన వారిని ఆర్థికంగా నష్టపరుస్తున్నారని పేర్కొన్నారు.

ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియా వేదికలను ఉపయోగించుకొని మల్టీ లెవల్ మార్కెటింగ్ పేరుతో ఆకర్షణీయమైన ప్రకటనలు చేస్తూ అమాయక ప్రజలను తమ వలలోకి లాగుతున్నారని తెలిపారు. విదేశాల్లో ఉంటూ కొందరు ముఠాలుగా ఏర్పడి ఈ తరహా కార్యకలాపాలను నిర్వహిస్తూ, భారీ లాభాలు, లగ్జరీ కార్లు, విదేశీ పర్యటనలు వంటి ఆశలు చూపించి ప్రజలను పెట్టుబడులు పెట్టేలా ప్రలోభపెడుతున్నారని హెచ్చరించారు.

గొలుసుకట్టు వ్యాపారాల్లో ముందుగా చేరిన కొంతమందికి లాభాలు వచ్చినట్లు చూపించి, ఆ తర్వాత చేరేవారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తారని, చివరికి అధిక సంఖ్యలో ప్రజలు పెట్టుబడులు కోల్పోవాల్సి వస్తుందని ఎస్పీ వివరించారు. కాబట్టి ఇలాంటి నెట్‌వర్క్ మార్కెటింగ్ స్కీముల్లో ఎవరూ చేరవద్దని, ఆయా సంస్థల నిర్వాహకులు నిర్వహించే ఆకర్షణీయమైన సభలు, సమావేశాలకు వెళ్లి వారి మాటలు నమ్మి పెట్టుబడులు పెట్టవద్దని సూచించారు.

ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు:

- తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయనే హామీలను నమ్మవద్దు.
- ఎక్కువ మంది సభ్యులను చేర్పిస్తే కమీషన్లు, రివార్డులు ఇస్తామనే ప్రలోభాలకు గురికావద్దు.
- సంస్థ విశ్వసనీయత, చట్టబద్ధతను పూర్తిగా పరిశీలించకుండా ఎలాంటి పెట్టుబడులు పెట్టవద్దు.
- సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయమైన, అనుమానాస్పద ప్రకటనలను నమ్మవద్దు.
- గుర్తుతెలియని వ్యక్తులు పంపే వెబ్ లింకులు, ఖాళీ ఫైల్స్‌ను క్లిక్ చేయడం లేదా డౌన్‌లోడ్ చేయడం చేయవద్దు.
- వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీలు ఎవరికీ వెల్లడించవద్దు.

ప్రజలు అత్యాశకు పోయి కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోవద్దని, అనుమానాస్పద పెట్టుబడి పథకాలు, ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఎవరైనా ఇలాంటి మోసాలకు గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, తద్వారా నష్టాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

కపాస్ క్రాంతితో రైతులకు అదనపు ఆదాయం

ఏవో వేల్పుల పూజ



నేటి చర్చ:- హుస్నాబాద్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'కపాస్ క్రాంతి' పథకం ద్వారా పత్తి రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమని మండల వ్యవసాయ అధికారి పూజ తెలిపారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయడం ద్వారా తక్కువ సమయంలో పంటను పూర్తి చేసుకుని, తదుపరి పంట సాగుతో అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు.

గురువారం మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన రైతు తిరుమల్ రెడ్డి ఇన్నారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో నూజీవీడు సీడ్స్‌కు చెందిన అర్మిత పత్తి పంటపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో పూజ మాట్లాడుతూ.. గత వానాకాలంలో కపాస్ క్రాంతి పథకంలో భాగంగా అర్మిత రకం పత్తిని అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసినట్లు తెలిపారు. ఈ విధానంతో గులాబీ రంగు పురుగు ఉద్ధృతిని తగ్గించడంతోపాటు దిగుబడి, ఆదాయం పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు.ఈ సాగు విధానానికి స్వల్పకాలిక అర్మిత బీటీ-2 రకం విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. పంట ఎదుగుదలను నియంత్రించి, పూత, కాయలు సమానంగా ఏర్పడేందుకు మేపిక్వాట్ క్లోరైడ్ మందును విత్తిన 45, 60, 80వ రోజుల్లో మూడు విడతలుగా పిచికారీ చేయాలని వివరించారు. దీనివల్ల పెద్ద పరిమాణంలో కాయలు ఏర్పడటంతో పాటు పత్తి తీత సులభమవుతుందన్నారు. నవంబరులోనే సుమారు 90 శాతం పంట చేతికి వస్తుందని, మిగిలిన పంటను డిసెంబరు నాటికి పూర్తిగా తీసుకోవచ్చని తెలిపారు. కూలీల ఖర్చు కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. రైతులంతా ఈ సాగు విధానాన్ని అవలంబించి తక్కువ సమయంలో పత్తి పంటను పూర్తి చేసుకుని, తదుపరి పంట సాగు ద్వారా అదనపు ఆదాయం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్ కుమార్, కంపెనీ ప్రతినిధులు టెరిటరీ సేల్స్ మేనేజర్ నీల రాజు, ఎండీవో లెమన్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ దాడులు.. రూ.లక్ష విలువైన టపాసులు స్వాధీనం



టాస్క్‌ఫోర్స్ ఏసీపీ కార్యాలయం ఖమ్మం.. దీపావళి పండుగ నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా టపాసులు నిల్వ ఉంచి విక్రయించే వారిపై ఖమ్మం పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు కొరడా ఝళిపించారు. ఖమ్మం నగరంలోని చర్చికాంపౌండ్ రోడ్డులో రంగచారి హాస్పిటల్ ఎదురుగా వున్నా నల్లా బాలకృష్ణ దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన టపాసులపై టాస్క్‌ఫోర్స్ సిఐ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి సుమారు రూ.లక్ష విలువైన టపాసులను స్వాధీనం చేసుకొని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ మాట్లాడుతూ.. ఎలాంటి అనుమతులు లేకుండా టపాసులను నిల్వ ఉంచడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ప్రమాదం కలిగించే విధంగా నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దీపావళి పండుగను ప్రజలందరూ సురక్షితంగా జరుపుకోవాలని, అనుమతులు కలిగిన విక్రయ కేంద్రాల నుంచే టపాసులు కొనుగోలు చేయాలని సూచించారు. అక్రమ టపాసుల నిల్వలు, విక్రయాలపై సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

పి ఆర్ వో

అదనపు జిల్లా న్యాయమూర్తిగా రాంప్రసాదరావు



నేటి చర్చ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తిగా డి. రాంప్రసాదరావు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు.కొత్తగూడెంలో ఇప్పటివరకు మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తిగా వ్యవహరించిన ఎస్. సరిత హైదరాబాద్ బదిలీ పై వెళ్లారు.డి రాంప్రసాదరావు 2023 ఫిబ్రవరిలో అదనపు జిల్లా న్యాయమూర్తిగా మొదటగా ఖమ్మంలో నియమితులై మూడు సంవత్సరాలు కొనసాగారు. తర్వాత హైదరాబాదులోని కూకట్ పల్లి కోర్టులో అదనపు జిల్లా జడ్జిగా ఆరు నెలలు కొనసాగారు.కూకట్ పల్లి నుండి బదిలీపై కొత్తగూడెంలో నియమితులయ్యారు.కొత్తగూడెంలో ఇప్పటివరకు అదనపు జిల్లా న్యాయమూర్తిగా వ్యవహరించిన ఎస్. సరిత హైదరాబాదుకు బదిలీపై వెళ్లారు. అలాగే కొత్తగూడెంలో రెండవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ గా పదవి బాధ్యతలు నిర్వహిస్తున్న మేజిస్ట్రేట్ బి.రవికుమార్, కొత్తగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గా గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు.

లంచం తీసుకుంటూ దొరికి చెరువులో దూకేసిన SI





ఒడిశాలోని సంబల్పూర్ జిల్లాలో ఓ ఎస్సై ACB అధికారుల నుంచి తప్పించుకునేందుకు చెరువులో దూకాడు. మహుల్పాలి స్టేషన్ ఎస్సై సుజిత్ కుమార్ మొహంతా ఓ వ్యక్తి నుంచి రూ. 10వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. అరెస్టు నుంచి తప్పించుకునేందుకు పరిగెత్తుకుంటూ వెళ్లి సమీపంలోని చెరువులో దూకేశాడు. అధికారులు చెరువులోకి దిగి ఈత కొడుతూ వెళ్లి అతణ్ని అరెస్టు చేశారు. SI గదిలో రూ. 1.55 లక్షలను స్వాధీనం చేసుకున్నారు.

18 లక్షల విలువచేసే 100 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి అందజేత

జిల్లాలో బాధితులు పోగొట్టుకున్న, చోరికి గురైన మొబైల్ ఫోన్లు.
మొబైల్ ఫోన్ పోయిందా.. సీఈఐఆర్ లో ఫిర్యాదు చేయాలి.
ప్రత్యేక బృందంతో పోయిన సెల్ఫోన్ లు తిరిగి రాబట్టే ప్రక్రియ.
పట్టణంలో బస్టాండ్, రైల్వే స్టేషన్, మార్కెట్, రిమ్స్ ప్రదేశాలలో ప్రత్యేక చర్యలు.
ఇప్పటివరకు 1800 మొబైల్ ఫోన్స్ తిరిగి అందజేత.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.





ఆదిలాబాద్ జిల్లా,అక్టోబర్ 5 :- మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జరగని ప్రస్తుత సమాజంలో మనకు అత్యంత విలువైనది, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫోన్. మొబైల్ ఫోన్లో అన్ని వివరాలు, అన్ని జ్ఞాపకాలు, అన్ని లావాదేవీలకు సంబంధించిన అప్లికేషన్లు ఉంటాయి, సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడం, దొంగలించబడటం జరుగుతుంది. పోగొట్టుకున్న వాటిని పొందాలంటే, బాధితులు వెంటనే https://www.ceir.gov.in అనే వెబ్సైట్ లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు ఇలా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టడం కోసం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా రికవరీ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇలా వీరు వివిధ రాష్ట్రాల నుండి, జిల్లాల నుండి బాధితులు పోగొట్టుకున్నటువంటి, దొంగలించబడినటువంటి నెలరోజుల వ్యవధిలో 100 మొబైల్ ఫోన్ లను తిరిగి రాబట్టడం జరిగింది. గత 18 నెలల్లో ఈ బృందం దాదాపు 1800 మొబైల్ ఫోన్స్ లను తిరిగి బాధితులకు అందజేసింది. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీదవారు వారు ఎంతగానో కష్టపడి కొనుక్కున్న మొబైల్ ఫోన్ను తిరిగి వారికి అందజేయాలని సదుద్దేశంతో జిల్లా ఎస్పీ ఈ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా మొబైల్ ఫోన్ దొంగతనాలు జరిగే ప్రాంతాలు రైతు బజార్, రిమ్స్, రైల్వే స్టేషన్, బస్టాండ్, ఇళ్లలో దొంగతనాలు, బంధువులకు ఫోన్ చేస్తానంటూ ఫోన్ తస్కరించడం లాంటివి జరుగుతున్నాయని, వాటి వల్ల అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మొబైల్ ఫోన్లను తిరిగి ఇచ్చే క్రమంలో గురువారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న, చోరీకి గురైనటువంటి బాధితులకు 100 మొబైల్ ఫోన్లు (దాదాపు 18 లక్షల విలువ చేసే) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి అందుకున్న బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ, జిల్లా ఎస్పీకి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రతి నెల రోజుల లో పోగొట్టుకున్నటువంటి మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టి బాధితులకు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఒకవేళ ఎప్పుడైనా ప్రజలు, బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ఎడల వెంటనే దగ్గర్లో ఉన్న సంబంధిత పోలీస్ స్టేషన్లను సంప్రదించాలని తెలిపారు. మొబైల్ దొంగతనాలు జరిగే క్రమంలో వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మొబైల్ ఫోన్ దుకాణాల యజమానులు, రిపేరింగ్ దుకాణాల యజమానులు, మొబైల్ ఫోను కొనే ముందు మొబైల్ ఫోన్ యజమాని అనుమతి సరైన పత్రాలు తీసుకోవాలి, దొంగ మొబైల్ ఫోన్లు కొన్న ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డి.ఎస్.పి ఎల్ జీవన్ రెడ్డి, ప్రత్యేక బృందం సభ్యులు ఆర్ఎస్ఐ లు మహేష్, పి గోపి కృష్ణ, రియాజ్, మజీద్, అన్వేష్, నవనీత్, జుబేర్ మరియు ఇజాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరదల్లో చిక్కుకున్న ప్రతి ఒక్కరినీ సురక్షితంగా రక్షించడం అభినందనీయం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రాణాలకు తెగించి సహాయక చర్యలు చేపట్టిన ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలకు అభినందనలు
సహాయక చర్యల్లో పాల్గొన్న అర్హులైన సిబ్బందికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం
వరద నష్టంపై రెండు మూడు రోజుల్లో సమగ్ర నివేదికలు సమర్పించాలి





నేటి చర్చ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.మురసు తుపాను ప్రభావంతో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఏర్పడిన వరద పరిస్థితులు, జరిగిన నష్టం, చేపట్టిన సహాయక చర్యలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సత్తుపల్లిలోని సింగరేణి అతిథి గృహంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ముందుగా మంత్రి సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువు వద్దకు వెళ్లి వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు చేపట్టిన సహాయక చర్యలను పరిశీలించారు. ప్రమాదకర పరిస్థితుల్లో చిక్కుకున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు మత్స్యకారులను సురక్షితంగా రక్షించడంలో కీలకపాత్ర పోషించిన జిల్లా కలెక్టర్లు, ఎస్పీ, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, పోలీస్, అగ్నిమాపక శాఖల సిబ్బందిని అభినందించారు.దమ్మపేటలో తుపాను ప్రభావంతో దెబ్బతిన్న అలుగు ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం సత్తుపల్లిలో తుపాను ప్రభావంతో ముంపునకు గురైన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను పరిశీలించారు. సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, గత 24 గంటల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి మండలాలతో పాటు ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గంలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఏర్పడిన పరిస్థితులు, జరిగిన నష్టంపై సమీక్షించినట్లు తెలిపారు.

వరదల్లో చిక్కుకున్న మత్స్యకారులను రక్షించేందుకు వెళ్లిన ఎన్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సైతం ప్రమాదంలో చిక్కుకున్నప్పటికీ, అధికారులు, ప్రజాప్రతినిధులు, సహాయక బృందాలు రాత్రంతా అవిశ్రాంతంగా శ్రమించి అందరినీ సురక్షితంగా బయటకు తీసుకువచ్చారని తెలిపారు. ఒక్క ప్రాణనష్టం కూడా జరగకుండా సహాయక చర్యలను విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించినట్లు తెలిపారు.

గతంలో వరదల సమయంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఎస్డీఆర్ఎఫ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసిందని మంత్రి వివరించారు. పోలీస్ శాఖ నుంచి 1,200 మంది, అగ్నిమాపక శాఖ నుంచి 700 మందిని ఎంపిక చేసి మొత్తం 1,900 మందికి ప్రత్యేక శిక్షణ అందించడంతో పాటు సుమారు రూ.260 నుంచి రూ.270 కోట్ల వ్యయంతో ఆధునిక రెస్క్యూ పరికరాలను సమకూర్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైనా విపత్తు సంభవించినప్పుడు 45 నుంచి 50 నిమిషాల్లో సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకునేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈసారి కూడా ఎన్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఆధునిక పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సమన్వయంతో పనిచేసి విలువైన ప్రాణాలను కాపాడాయని ప్రశంసించారు.

భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో మైనర్ ఇరిగేషన్ చెరువులకు గండ్లు పడ్డాయని, కొన్ని చెరువుల కట్టలు తెగిపోగా, మరికొన్ని చెరువులు పొంగిపొర్లడంతో కట్టలు దెబ్బతిన్నాయని తెలిపారు. మల్లెపూవు వాగు ఉధృతంగా ప్రవహించడంతో దిగువ ప్రాంతాల్లో వరి తదితర పంటలు దెబ్బతిన్నాయని, వాగుకు ఇరువైపులా సుమారు 200 నుంచి 300 మీటర్ల పరిధిలో పంట నష్టం జరిగినట్లు వివరించారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారులు, వంతెనలు, విద్యుత్ వ్యవస్థలు కూడా పలు ప్రాంతాల్లో దెబ్బతిన్నాయని తెలిపారు.

రెండు జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి వరద నష్టాన్ని వాస్తవికంగా అంచనా వేయాలని మంత్రి ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పంట నష్టాన్ని సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, వ్యవసాయ, విద్యుత్, తాగునీటి సరఫరా తదితర శాఖల అధికారులు తమ శాఖలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి రెండు మూడు రోజుల్లో పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికలను ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. దెబ్బతిన్న చెరువులు, రహదారులు, వంతెనలు, విద్యుత్ వ్యవస్థలతో పాటు ఇతర మౌలిక సదుపాయాల పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేశారు.

గత 36 గంటలుగా వరద సహాయక చర్యల్లో నిరంతరం శ్రమించిన ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిలో ఇందిరమ్మ ఇళ్లు లేని వారిని గుర్తించి, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందించే అంశాన్ని పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించి అర్హులైన సిబ్బంది వివరాలను సేకరించి జాబితాలు సిద్ధం చేయాలని రెండు జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, వాతావరణ శాఖ జారీ చేసిన రెడ్ అలర్ట్ హెచ్చరికల నేపథ్యంలో ముందుగానే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి వివిధ ప్రాంతాల్లో అధికారులను, సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పోలీస్ తదితర శాఖల అధికారులను క్షేత్రస్థాయిలో మోహరించి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టినట్లు వివరించారు. అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు సంభవించి పలు ప్రాంతాల్లో ప్రజలు చిక్కుకుపోయారని తెలిపారు. పొలాలకు వెళ్లిన మహిళ, యువకుడు వరదల్లో చిక్కుకుని చెట్లపై ఆశ్రయం పొందగా, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు డ్రోన్లు, లైఫ్ జాకెట్లు, తాళ్ల సహాయంతో వారిని సురక్షితంగా రక్షించాయని వివరించారు. దమ్మపేటలో ఆలయ దర్శనానికి వెళ్లిన 11 మంది గిరిజనులు వరదల్లో చిక్కుకోగా వారిని కూడా సురక్షితంగా బయటకు తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు 9 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు గుర్తించామని, క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం కచ్చితమైన వివరాలతో నివేదిక సమర్పిస్తామని అన్నారు .

ఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర మాట్లాడుతూ, సత్తుపల్లి ప్రాంతంలో వరదల్లో చిక్కుకున్న మత్స్యకారులతో పాటు వారిని రక్షించేందుకు వెళ్లి ప్రమాదంలో చిక్కుకున్న సహాయక సిబ్బందిని కాపాడేందుకు చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్ వివరాలను వెల్లడించారు. సమాచారం అందిన వెంటనే ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని బోట్ల ద్వారా సహాయక చర్యలు ప్రారంభించాయని తెలిపారు. నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో బోట్లు అదుపుతప్పి సిబ్బంది కూడా ప్రమాదంలో చిక్కుకున్నప్పటికీ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సమన్వయంతో రక్షణ చర్యలు చేపట్టాయని చెప్పారు. ఫోన్ సిగ్నల్స్, లొకేషన్ ట్రేసింగ్ ఆధారంగా చిక్కుకున్న వారి ఆచూకీ గుర్తించి మోటరైజ్డ్ బోట్ల సహాయంతో సురక్షితంగా బయటకు తీసుకువచ్చినట్లు వివరించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో పోలీస్, డీడీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. గత 30 గంటల్లో అశ్వారావుపేటలో అత్యధికంగా 411 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని, దమ్మపేట, ములకలపల్లి సహా పలు ప్రాంతాల్లో 350 మిల్లీమీటర్లకు పైగా వర్షం కురిసిందని వివరించారు. ముందస్తు ప్రణాళికలో భాగంగా ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ములకలపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట ప్రాంతాల్లో అందుబాటులో ఉంచామని తెలిపారు. డ్రోన్లు, మోటార్ బోట్లు, ఆధునిక పరికరాల సహాయంతో వరదల్లో చిక్కుకున్న వారి ఆచూకీ గుర్తించి ప్రణాళికాబద్ధంగా రక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు .

అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, తన నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు, వ్యవసాయ కూలీలు వరదల్లో చిక్కుకున్నప్పటికీ ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సకాలంలో స్పందించి వారిని రక్షించాయని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో బోట్లను వినియోగించి వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా కాపాడటం అభినందనీయమన్నారు. చెరువులు, కాలువల కట్టలు తెగిపోవడం, పంటలు దెబ్బతినడం, రహదారులు, విద్యుత్ స్తంభాలు దెబ్బతినడం వంటి అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ, అనూహ్యంగా సంభవించిన వరద విపత్తును జిల్లా యంత్రాంగం సమయస్ఫూర్తితో ఎదుర్కొందని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలు, అధికారుల సమన్వయంతో రాత్రంతా సహాయక చర్యలు కొనసాగించి వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా రక్షించడం అభినందనీయమన్నారు. స్థానికంగా వాగుల ప్రవాహం, లోతట్టు ప్రాంతాలపై అవగాహన ఉన్న ప్రజలు ప్రాణాలకు తెగించి సహాయక బృందాలకు మార్గనిర్దేశం చేయడం ప్రశంసనీయమని తెలిపారు.

ఎన్డీఆర్ఎఫ్ కెప్టెన్ కిరణ్ మాట్లాడుతూ, వరదల్లో చిక్కుకున్న మత్స్యకారులతో పాటు ప్రమాదంలో చిక్కుకున్న ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బందిని రక్షించేందుకు ప్రత్యేక బృందాలను తరలించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని చిక్కుకున్న వారి జియో కోఆర్డినేట్స్ ఆధారంగా రక్షణ ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. నీటి ప్రవాహం తీవ్రంగా ఉన్నప్పటికీ తెల్లవారుజామున బోట్లను రంగంలోకి దించి అందరినీ సురక్షితంగా రక్షించినట్లు తెలిపారు.

ఈ సమావేశంలో భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, విద్యుత్ శాఖ ఎస్సీ మహేందర్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, డిపిఓ అనూష, ఉమ్మడి ఖమ్మం జిల్లా సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మురసు తుఫాన్ బాధితులకు అండగా ఉంటాం - ఎంపీ రఘురామ్ రెడ్డి

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎంపీ రఘురామ్‌రెడ్డి, ఎమ్మెల్యే జారె విస్తృత పర్యటన.
దెబ్బతిన్న ఇళ్లు, పంట పొలాలు, రహదారులు, చెరువుల పరిశీలన.
నష్టపరిహారం అందేలా చర్యలు.







నేటి చర్చ :-అశ్వారావుపేటమురసు తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్‌రెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ భరోసా ఇచ్చారు. తుఫాన్ ప్రభావంతో అశ్వారావుపేట మండలంలోని పలు గ్రామాలు, ప్రాంతాల్లో దెబ్బతిన్న ఇళ్లు, పంట పొలాలు, రహదారులు, చెరువులను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాధితులను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఎంపీ రామసహాయం రఘురామ్‌రెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌బాబుతో కలిసి తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. వరద నీటి ఉధృతికి దెబ్బతిన్న నివాస గృహాలు, నీట మునిగిన వ్యవసాయ భూములు, దెబ్బతిన్న రహదారులు, గండ్లు పడిన చెరువులను పరిశీలించారు. వరదల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకోవడంతో పాటు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి ఆవేదనను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి బాధితుడికి న్యాయం జరిగేలా అధికారులు సమగ్రంగా నష్టం అంచనా వేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రహదారులు, చెరువుల మరమ్మతులకు ఆదేశాలు

వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టి రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. చెరువులు, కాలువలు, నీటి ప్రవాహ మార్గాలను పరిశీలించి అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

అదేవిధంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు నిరంతరాయంగా అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజా జీవనం తిరిగి సాధారణ స్థితికి చేరుకునే వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

ముఖ్యంగా వ్యవసాయ రంగానికి జరిగిన నష్టాన్ని ప్రాధాన్యతగా గుర్తించి రైతులకు ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తామని ఎంపీ, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బాధిత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ పర్యటన లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన 5వ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్ -- 2026

వరంగల్ పోలీస్ కమిషనరేట్వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 2026 నవంబర్ 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన 5వ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ ఆ గేమ్స్ మీట్ -- 2026 ఘనంగా ముగిసింది.

హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియం, స్కిల్ స్ట్రోర్క్ స్కూల్, కిట్స్ కళాశాల క్రీడా ప్రాంగణం మరియు పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని రాణి రుద్రమదేవి హాలులో పురుష, మహిళా పోలీస్ క్రీడాకారులకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు.

ఈ పోలీస్ మీట్‌లో భాగంగా వాలీబాల్, బాస్కెట్‌బాల్, ఖో-ఖో, కబడ్డీ, హాకీ, ఫుట్‌బాల్, సెపక్ తక్రా తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీస్ యూనిట్లకు చెందిన 1,535 మంది పోలీస్ క్రీడాకారులు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్టీ జోన్-1 ఐజీ శ్రీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, పోలీస్ సిబ్బందికి విధి నిర్వహణలో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని, ఇలాంటి క్రీడా పోటీలు సిబ్బందిలో క్రీడాస్ఫూర్తి, ఐకమత్యం, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులకు వార్షిక ఇంక్రిమెంట్లు కూడా లభిస్తాయని పేర్కొన్నారు. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు, జట్లకు బహుమతులు, ట్రోఫీలను అందజేసి అభినందించారు. మూడు రోజుల పాటు క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించిన వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీమతి ఎన్. శ్వేత, ఐపీఎస్ గారిని మరియు ఇతర అధికారులను అభినందించారు.









ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీమతి ఎన్. శ్వేత, ఐపీఎస్ గారు మాట్లాడుతూ, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన పోలీస్ క్రీడాకారులు చక్కటి క్రమశిక్షణతో క్రీడా పోటీల్లో పాల్గొని తమ క్రీడాస్ఫూర్తిని చాటారని తెలిపారు. ఇంతటి ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజాసేవలోనూ అదే ఉత్సాహంతో ముందుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

అదేవిధంగా, మూడు రోజుల పాటు క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రాయల ప్రభాకర్ రావు, ఇతర అడిషనల్ డీసీపీలు, సీఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆపదలో అండగా బీఆర్ఎస్.. వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు చొరవతో 25 కుటుంబాలకు రూ.25 వేల విలువైన సరుకుల అందజేత.
బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం.
భరోసా ఇచ్చిన బీఆర్ఎస్ నాయకులు.

నేటి చర్చ :- అశ్వారావుపేట.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కేశప్పగూడెం గ్రామ పంచాయతీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుఫాన్ ప్రభావంతో పలు ఇళ్లలోకి వరద నీరు చేరి 25 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యాయి. ఇళ్లలోని నిత్యావసర సరుకులు, గృహోపకరణాలు పూర్తిగా నీట మునగడంతో బాధిత కుటుంబాలు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి.బాధితుల పరిస్థితిని గ్రామ సర్పంచ్ సోడెం భారతి ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు వెంటనే స్పందించారు.

బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని అశ్వారావుపేట మండల బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ జూపల్లి రమణారావును ఆదేశించారు. మాజీ ఎమ్మెల్యే సూచనల మేరకు మండల బీఆర్ఎస్ నాయకులు కేశప్పగూడెం గ్రామానికి చేరుకుని బాధిత 25 కుటుంబాలకు సుమారు రూ.25 వేల విలువైన నిత్యావసర సరుకులు, కూరగాయలు, బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాధితులకు కందిపప్పు, వంటనూనె, పంచదార, ఉప్మా రవ్వ, కారం, పసుపు, ఉప్పు, ఉల్లిపాయలు తదితర నిత్యావసర సరుకులతో పాటు బియ్యం, కూరగాయలను అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచి వారికి తక్షణ అవసరాలను తీర్చే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. ఎవరైనా తమ సమస్యలను పార్టీ నాయకుల దృష్టికి తీసుకువస్తే తక్షణమే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తామని బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు.





ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ జూపల్లి రమణారావు, పద్మజ దంపతులు, కేశప్పగూడెం సర్పంచ్ సోడెం భారతి, రాంబాబు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాష్ రావు, మాజీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్ రావు, మాజీ సర్పంచ్‌లు, సర్పంచుల సంఘం అధ్యక్షులు నారం రాజశేఖర్, మండల నాయకులు మందపాటి మోహన్ రెడ్డి, గ్రామస్థులు పుల్లారావు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కష్టాల్లో కన్నీళ్లు తుడిచిన గులాబీ దళం.. వరద బాధితులకు బీఆర్ఎస్ భరోసా

కేశప్పగూడెం కేసీఆర్ కాలనీలో 25 కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ నాయకులు.
ఆపదలో ఆదుకుని ఆత్మీయత చాటుకున్న నాయకులు.
వరద బాధితులకు చేయూత.

నేటి చర్చ :- అశ్వారావుపేట.ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తూ అశ్వారావుపేట బీఆర్ఎస్ నాయకులు మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా కేశప్పగూడెం కేసీఆర్ కాలనీలో ఇళ్లలోకి వరద నీరు చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న 25 కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకులు అండగా నిలిచారు.

వరదలతో ఇళ్లలోని సామగ్రి, నిత్యావసర వస్తువులు నీట మునిగి ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలను పరామర్శించి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించారు.



కష్టకాలంలో బాధితుల పక్కన నిలబడి వారికి ధైర్యం చెప్పడంతో పాటు, తమ వంతు సహాయం అందించి ఆత్మీయతను చాటుకున్నారు.వరద బురదలో చిక్కుకున్న కుటుంబాలకు ఓదార్పుగా నిలుస్తూ, ప్రజాసేవలో రాజకీయాలకు అతీతంగా మానవత్వమే ముఖ్యమని తమ సేవా కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. బాధితుల కన్నీళ్లు తుడుస్తూ, కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడమే తమ బాధ్యతగా భావించి సహాయక చర్యల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాసాని పద్మ, చంద్రమోహన్, 14వ వార్డు కౌన్సిలర్ ఉదయజ్యోతి, డాక్టర్ ప్రసాద్, జుజ్జురపు శ్రీరామమూర్తి, సత్యవరపు సంపూర్ణ, గొడవర్తి వెంకటేశ్వరరావు, మోటూరి మోహన్, శెట్టిపల్లి రఘురాం తదితరులు పాల్గొన్నారు.

అనర్హులకు కేటాయించిన ఇళ్లపై విచారణ జరిపించాలి

అర్హులైన పేదలను పక్కనపెట్టి.ఉన్నవారికే ఇందిరమ్మ ఇళ్లా.
అనర్హులకు కేటాయించిన ఇళ్లపై విచారణ జరిపించాలి.
హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐదుగురు మహిళల వినతి.

నేటి చర్చ:- హుస్నాబాద్:ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరిగిందని సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం జనగామ గ్రామానికి చెందిన ఐదుగురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో సొంత ఇళ్లు, ఇంటి స్థలాలు, ఆస్తులు లేని నిరుపేద కుటుంబాలను పక్కనపెట్టి, ఆర్థికంగా స్థితిమంతులైన వారికి ఇళ్లు కేటాయించారని ఆరోపించారు. తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ గురువారం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యాలయ అధికారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. గ్రామంలో తమకు ఎలాంటి ఆస్తులు, ఇళ్ల స్థలాలు లేవని, నిరుపేద కుటుంబాలకు చెందిన తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని గ్రామ సర్పంచ్, స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ఇళ్ల కేటాయింపు సమయంలో తమ పేర్లను పరిగణనలోకి తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస అర్హతలు లేని వారితోపాటు అంతస్తుల భవనాలు, ఆస్తులు ఉన్నవారికి, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారికి ఇళ్లు కేటాయించారని ఆరోపించారు.

ఇళ్ల కేటాయింపుల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని, అనర్హులను లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించి నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. తమకు న్యాయం చేసి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని వల్లపు స్వరూప, పూదరి రాధిక, గుడాల హైమ, కట్ల మణెమ్మ, అల్లాడి లత విజ్ఞప్తి చేశారు.

మానవత్వం చాటుకున్న వేములవాడ పట్టణ పోలీసులు

ప్రజా రక్షణే కాదు.. ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందించడం కూడా పోలీసుల బాధ్యత.



రాజన్న సిరిసిల్ల జిల్లా.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో ఈరోజు సాయంత్రం శివ అనే వ్యక్తి అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి రోడ్డుపై కుప్పకూలిపోయాడు. అదే సమయంలో విధి నిర్వహణలో భాగంగా అక్కడ ఉన్న కానిస్టేబుళు సల్మాన్, షకీల్, పంతులు నాయక్, నరేందర్, సతీష్ కుమార్, రాజ్‌కుమార్ ఈ విషయాన్ని గమనించారు.వెంటనే స్పందించిన పోలీసులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా బాధితుడి వద్దకు చేరుకుని మానవతా దృక్పథంతో ప్రథమ చికిత్స అందించారు. బాధితుడికి అవసరమైన సహాయం చేస్తూ చేతులు, కాళ్లు రుద్దడంతో కొద్దిసేపటికే ఆయన స్పృహలోకి వచ్చాడు.విధి నిర్వహణలో ఉన్నప్పటికీ ఆపదలో ఉన్న వ్యక్తిని గమనించి, తక్షణమే స్పందించి మానవత్వం చాటుకున్న పోలీసు సిబ్బందిని స్థానిక ప్రజలు అభినందించారు.

వరద ప్రభావిత ప్రాంతంలో పర్యటించిన బీజేపీ నాయకులు - తంబళ్ల రవి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో రైతులకు సంతోషంగా ఉన్నా రోజులు లేవు.



నేటి చర్చ :- అశ్వారావుపేట.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఇటీవల కురిసిన వర్షాలు,వరదల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను,ముంపు ప్రాంతాలను బీజేపీ నాయకులు పమ్మిడి లక్ష్మణరావు గారి ఆధ్వర్యంలో బీజేపీ నియోజకవర్గం నాయకులు తంబళ్ల రవి పరిశీలించారు.తంబళ్ల రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల అశ్వారావుపేట నియోజకవర్గంలో రైతులకు నిద్ర కరువైందని,గత సంవత్సరం పెద్ద వాగు ప్రాజెక్టు గండిపడి కొన్ని వేల ఎకరాలలో రైతులు పంట నష్టపోయారు.ఈసారి నియోజవర్గంలో పదుల సంఖ్యలో చెరువులు తేగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లినది,వరదల కారణంగా ఎకరాల కొద్ది పంట జలమయమై రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారని,ప్రభుత్వం తక్షణమే రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు,ప్రభుత్వం స్పందించి సహాయక చర్యలు వేగవంతం చేయకపోతే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రైతుల తరపున పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా హేచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయుకులు పమ్మిడి లక్ష్మణరావు,కొండ గారు,తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ రవీందర్ మరణం తీరని లోటు

గుండెపోటుతో మృతి





నేటి చర్చ :- హుస్నాబాద్/ అక్కన్నపేట్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం గొల్లగుంట గ్రామానికి చెందిన జర్నలిస్టు కాశబోయిన రవీందర్ (40) గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఇంటి వద్ద తీవ్ర అస్వస్థతకు గురైన ఆయనను కుటుంబ సభ్యులు హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రవీందర్ ప్రముఖ వార్తా ఛానల్‌లో విలేకరిగా పనిచేస్తున్నారు.రవీందర్ మృతి పట్ల గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, బీజేపీ గిరిజన మోర్చా సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బానోతు అనిల్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొర్ల ఐలేష్ యాదవ రాజు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

పిల్లల చదువులో తల్లిదండ్రుల పాత్ర కీలకం



నేటి చర్చ :- హుస్నాబాద్/ అక్కన్నపేట్: ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్కన్నపేట మండలం కట్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రత్యేక తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్. రఘు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువులో అన్ని సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని హెచ్ఎం సీహెచ్. రఘు వివరించారు. పాఠశాల అభివృద్ధితోపాటు సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాల అమలు తీరును వివరించారు. పదో తరగతి విద్యార్థుల కోసం అదనపు తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో తల్లిదండ్రుల సహకారం అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రతిరోజూ పాఠశాల సమయానికి పంపించడంతోపాటు ప్రభుత్వం ప్రకటించిన నవంబర్ నెల పందశాతం హాజరు కార్యక్రమం విజయవంతమయ్యేలా తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు.

సర్వే సమయంలో ఊరెళ్లిన వారి ఓట్ల రద్దు! - డిక్లరేషన్ ఫారంపై సంతకం లేదంటూ లక్షల అర్జీలపై వేటు



హైదరాబాద్ :తల్లి మరణించడంతో ఊరికెళ్లిన ఓ కుటుంబంలో 10 ఓట్లు రద్దయ్యాయి. వివాహ వేడుక కోసం బంధువుల గ్రామానికెళ్లిన మరో కుటుంబంలోని అందరి పేర్లను ఓటర్ల జాబితా నుంచి పూర్తిగా తొలగించారు. హైదరాబాద్?లో ఎస్ ఐఆర్ ప్రక్రియలో భాగంగా నిర్ణీత గడువులోపు ఎన్యూమరేషన్ పత్రాలను సమర్పించలేక ఇలా ఓటు హక్కు కోల్పోయిన బాధితులు కోకొల్లలుగా దర్శనమిస్తున్నారు.ఈ లోపాలను సరిదిద్దడం కోసం అధికారులు తిరిగి ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రయత్నిస్తున్నా, డిక్లరేషన్ ఫారానికి సంబంధించిన సమస్యల కారణంగా ఆ ప్రయత్నాలూ ఫలించడం లేదు. 'నేను మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను' అని డిక్లరేషన్ ఫారంపై సంతకం పెడితే, చట్టప్రకారం తప్పుచేసినట్లే అవుతుందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వేలాది ఓటు నమోదు దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నా యి.పలువురు ఓటర్ల తొలగింపు కథనాలివీభోలక్‌పూర్‌లో నివసించే సాయిబాబా కుటుంబంలో ఎస్ఐఆర్?కు ముందు 11 మంది ఓటర్లు ఉండేవి. అయితే ఓటరు సర్వే తర్వాత ఒక్కరి పేరు మాత్రమే జాబితాలో మిగిలింది. అధికారులు ఇచ్చిన ఎన్యూ మరేషన్ పత్రాల్లో వివరాలు రాసి, తిరిగి సమర్పించే సమయానికి సాయిబాబా తల్లి మరణించారు. దీంతో అతని కుటుంబమంతా నగరం నుంచి సిద్దిపేటకు వెళ్లాల్సి వచ్చింది. తిరిగొచ్చేసరికి ఎన్యూమరేషన్ పత్రాలను స్వీకరించే గడువు ముగిసింది. దీంతో ముసాయిదా ఓటర్ల జాబితాలో అతని కుటుంబంలోని ఓట్లన్నీ రద్దయ్యాయి.పాత రామంతాపూర్‌కు చెందిన రాజు, అతని భార్య ఓటర్ సర్వే జరిగే సమయంలో వ్యక్తిగత కారణాలతో తమ సొంతూరికి వెళ్లారు. తిరిగొచ్చిన తర్వాత ఎన్యూమరేషన్ పత్రాలను ఇచ్చేందుకు వెళ్లగా, గడువు ముగిసిందన్నారు. దీంతో వారిద్దరి ఓట్లు రద్దయ్యాయి.మలక్‌పేటలో నివసించే ఓ ప్రభుత్వ ఉద్యోగి కుటుంబంలో 10 ఓట్లుండగా, పలు కారణాల వల్ల ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగివ్వడానికి ఆలస్యమైంది. దీంతో అందరి ఓట్లు రద్దయ్యాయి."నా వయస్సు 70 ఏళ్లు. ఎన్టీఆర్ పార్టీని స్థాపించినప్పటి నుంచి నేను ఓటు వేస్తూనే ఉన్నాను. సర్వే సమయంలో నా ఓటు రద్దయింది. దాన్ని పునరుద్ధరించుకోవ డానికి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాను. ఆధార్ కార్డును కూడా సాక్ష్యంగా అంగీకరించడం లేదు. ఇన్నాళ్లూ ఓటు వేసిన నేను, ఇంకా బతికే ఉన్నా చనిపోయిన వ్యక్తిగా పరిగణిస్తున్నట్లు ఉంది" - షేక్ మహబూబ్, భోలక్‌పూర్‌మేం తప్పు డు ద్రువీకణ ఎందుకివ్వాలి ఓటరు నమోదు కోసం ఫారం-6లో దరఖాస్తుదారులు తమ వివరాలు నింపి, ఫొటోను జత చేసి, చివరలో సంతకం చేయాల్సి ఉంటుంది. ఈ ఫారంతో పాటు మరో పత్రంపైనా సంతకం చేయాల్సి ఉంటుంది. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల ఓట్ల వివరాలు నమోదు చేయాలి. లేదంటే ఎన్నికల సంఘం నిర్దేశించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి జత చేయాలి. వీటితో పాటు "నేను తొలిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను" అని పేర్కొంటూ చివర్లో డిక్లరేషన్ ఫారంపై సంతకం పెట్టాలి. ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగివ్వకపోవ డం, తల్లిదండ్రులు లేదా పూర్వీకుల ఓట్లతో మ్యాపింగ్ చేసుకోకపోవడం లేదా బీఎల్వోల నిర్లక్ష్యం వంటి కారణాలతో ఓటు హక్కు కోల్పోయిన బాధితులు డిక్లరేషన్ ఫారంపై సంతకం చేయడానికి అభ్యంతరం తెలుపుతున్నారు. తమ ఓట్లు రద్దు చేస్తే, తిరిగి నమోదు చేసుకోవడానికి తామెందుకు తప్పుడు ద్రువీకరణ ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారు. ఎస్ఐఆర్‌కు ముందు హైదరాబాద్ మహానగర ఓటరు జాబితాలో 1,14,15,542 ఓటర్లుండగా, ముసాయిదా జాబితాలో ఆ సంఖ్య 71,15,441గా నమోదైంది.

సూర్యాపేటలో 150 కిలోల గంజాయి పట్టివేత.. ఇద్దరి అరెస్ట్



సూర్యాపేట, : జిల్లాలో భారీ మొత్తంలో గంజాయి లభ్యమవడం కలకలం రేపింది. 150 కిలోల గంజాయిని తరలిస్తున్న యువకులను కోదాడ పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా.. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు.సూర్యాపేట జిల్లాలో భారీ మొత్తంలో గంజాయి తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు.. జిల్లావ్యాప్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో 150 కేజీల గంజాయిని తరలిస్తున్న ఐదుగురు యువకుల ముఠాపై పోలీసులు దాడి చేశారు. కాగా.. ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా.. మరో ముగ్గురు పరారయ్యారు. ఈ మేరకు నిందితుల నుంచి 150 కిలోల గంజాయి, రెండు ఫోన్లు, ఓ కారును స్వాధీనం చేసున్నారు. రాజమండ్రి నుంచి బెంగళూరుకు గంజాయిను తరలిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కాగా.. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు. ఈ దందాతో ఎవరెవరికి సంబంధం ఉంది. ఇంత పెద్ద మొత్తంలో గంజాయి వీరికి ఎలా లభించింది అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

డిమాండ్ ఫుల్.. ధర నిల్



హాజీపూర్(మంచిర్యాల): సన్నాల సాగుతో మంచి ఆదాయం వస్తుందని ఆశించిన జిల్లా రైతులకు నిరాశే మిగులుతోంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటచేతికి వచ్చే సమయంలో తెగుళ్ల రూపంలో కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి. మరో వైపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాకపోవడంతో రైతుల అవసరాన్ని దళారులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. పెట్టు బడులు పెరిగి పంటకు గిట్టుబాటు ధర లభించక సన్నాల సాగు రైతులు బేజారవుతున్నారు.90 శాతం సన్నాల సాగు..మంచిర్యాల జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో సుమారు 1.45లక్షల ఎకరాల్లో వరిసాగు జరిగింది. ఇందులో దాదాపు 90శాతం విస్తీర్ణంలో రైతులు సన్నరకం వరిని సాగుచేశారు. ప్రభుత్వ సన్నధాన్యానికి ప్రోత్సాహ కాలు అందిస్తుందన్న ఆశతో ఎక్కువమంది రైతులు సన్నాలవైపు మొగ్గ చూపారు. సన్నాలకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాళుకు రూ.2460 ప్రకటించింది. దానికి రూ.500 బోనస్ ఇస్తోంది. అయితే పంట చేతి కి వచ్చే సమయంలో పరిస్థితులు తారుమార వుతున్నాయి.చివరి దశలో తెగుళ్ల దాడి..వరిపంట చివరి దశకు చేరుకున్న సమయంలో తెగుళ్లు ఆశించడంతో రైతులు ఆందోళన చెందుతున్నా రు. పంటను కాపాడుకునేందుకు పలుమార్లు పురుగు మందులు పిచికారీ చేయాల్సి వస్తోంది. దీంతో పెట్టు బడి

హైదరాబాద్‌లో అండాల దందా గుట్టురట్టు.. 43 మంది మహిళలకు విముక్తి

హైదరాబాద్ : హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర అండాల సేకరణ రాకెట్ బట్టబయలు నిందితుల చెర నుంచి 43 మంది మహి ళలకు విముక్తి కల్పించిన పోలీసులు ప్రధాన నిర్వాహకులతో సహా మొత్తం 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు ఐవీఎఫ్, ఫెర్టిలి టీ సెంటర్లతో సంబంధాలపై లోతుగా దర్యాప్తు నకిలీ ఆధార్ కార్డులు, పత్రాలు సృష్టించి మోసాలకు పాల్పడినట్లు అనుమానం హైదరాబాద్ నగరంలో భారీ ఎత్తున సాగుతున్న అంతర్రాష్ట్ర అండాల అక్రమ సేకరణ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని, వారి నుంచి అండాలను సేకరించి ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లకు అమ్ముకుంటున్న ముఠాను అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 43 మంది మహిళలకు విముక్తి కల్పించారు. ముఠాకు చెందిన 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. బేగంపేట్, సరూర్‌నగర్ పోలీసులు, మల్కాజ్‌గిరి స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు. ప్రకాశ్ నగర్, బేగంపేట్, ఎర్రగడ్డ, సరూర్‌నగర్, గోపాలపురం ప్రాంతాల్లోని పలు చోట్ల ఏకకాలంలో సోదాలు చేపట్టారు. పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి పేద మహిళలను ఏజెంట్లు లక్ష్యంగా చేసుకుంటున్నట్లు పోలీసుల



విచారణలో తేలింది. ఒక్కో అండం సేకరణకు రూ.20,000 నుంచి రూ.30,000 వరకు ఇస్తామని ఆశ చూపి వారిని హైదరాబాద్‌కు రప్పిస్తున్నారు. ఇక్కడ అద్దె ఇళ్లలో ఉంచి, ఫెర్టిలిటీ సెంటర్లకు అనుసంధానం చేస్తున్నారు. అండాల సేకరణ కోసం మహిళలకు బలవంతంగా హార్మోన్ల ఇంజెక్షన్లు, మందులు ఇస్తున్నట్లు బాధితులు పోలీసులకు తెలిపారు.దాడుల సమ యంలో పోలీసులు హార్మోన్ల ఇంజెక్షన్లు, సిరంజిలు, మాత్రలతో పాటు కీలకమైన పత్రాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకు న్నారు. ఈ రాకెట్ ప్రధాన నిర్వాహకుడిగా అమిత్ శర్మ (44), మహిళలను రిక్రూట్ చేసే సహ నిర్వాహకురాలిగా నిక్కత్ పర్వీన్ (31)తో పాటు ఏజెంట్లు, ఏఆర్‌టీ బ్యాంక్ మేనేజర్ సహా మొత్తం తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు అమిత్ శర్మ ప్రకాశ్ నగర్‌లో రూ.50,000 అద్దె చెల్లిస్తూ రెండేళ్లుగా ఈ కార్య కలాపాలు సాగిస్తున్నట్లు గుర్తించారు.మహిళల పేరుతో నకిలీ ఆధార్ కార్డులు, అఫిడవిట్లు, అంగీకార పత్రాలు సృష్టించి ఈ దందా నడుపుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నా రు. ఈ రాకెట్ వెనుక ఉన్న ఐవీఎఫ్ సెంటర్లు, ఏఆర్‌టీ బ్యాంకుల పాత్రపై కూడా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై బేగంపేట్, సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్లలో మొత్తం మూడు కేసులు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) రెగ్యులేషన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ జరిగింది.

బీసీ సంఘాలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్.. ఆత్మగౌరవ భవనాలకు భారీగా నిధులు

హైదరాబాద్ :
వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమం దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల కోసం 'ఆత్మగౌరవ భవనాల' నిర్మాణానికి రూ. 88.50 కోట్లు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ కుల సంఘాల ప్రతినిధులకు ప్రభుత్వ ఉత్తర్వుల (జీవో) పత్రాలను అందజేశారు. అన్ని కులాల సామాజిక, సాంస్కృతిక, విద్యాభివృద్ధి లక్ష్యంగా ఈ భవనాల నిర్మాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని ఆయన తెలిపారు.
ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు



వివరించారు. గతంలో భూములు కేటాయించినప్పటికీ, కొన్ని పరిపాలనా, సాంకేతిక కారణాల వల్ల నిర్మాణాలు ముందుకు సాగలేదని గుర్తుచేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) సహకారంతో ఇప్పుడు ఆ అడ్డంకులన్నీ తొలగిపోయాయని చెప్పారు. స్థలాలను 'రెడీ-టు-కన్‌స్ట్రక్ట్' పద్ధతిలో లేఅవుట్లతో అభివృద్ధి చేశామని, ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసినందున కుల సంఘాలు తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు.
సంవత్సరంలోగా ఈ భవనాల నిర్మాణాలు పూర్తి చేసి బీసీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. నిర్మాణాలకు అవసరమైన అన్ని అనుమతులను ఇంజనీరింగ్ విభాగం, హెచ్ఎండీఏ సమన్వయంతో 'సింగిల్ విండో' విధానంలో జాప్యం లేకుండా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణాల పురోగతిపై బీసీ సంక్షేమ శాఖ ప్రతినెలా సమీక్ష నిర్వహిస్తుందని తెలిపారు.
బీసీ కుల సంఘాలకు కేటాయించిన ప్లాట్లను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందంటూ వస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు. ఈ భూములు బలహీన

కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లే రైతాంగానికి తీరని నష్టం



మహబూబ్ నగర్ : ఎల్ నినో పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి ఆరోపించారు. జిల్లాలోని నవాబ్ పేట మండలం అమ్మాపూర్ గ్రామంలో మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎండిన పంటలను పరిశీలించి, రైతులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాలు కరువు వచ్చినా తట్టుకునే విధంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులను డిజైన్ చేసిందని వెల్లడించారు. ఇందులో భాగంగా కాళేశ్వరాన్ని నిర్మించి లక్షలాధి ఎకరాలకు నీరందించారని గుర్తు చేశారు. పంటలు వేసుకున్న రైతులకు నీరందించక, కరెంటు ఇవ్వక కాంగ్రెస్ తీరని నష్టం చేస్తుందని విమర్శించారు. ఎండిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయకపోవడం వల్లే ఈ ప్రాంత రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నవాబ్ పేట లో వందల ఎకరాలు ఎండిపోతే కరువు మండలంగా ప్రకటించలేదని విమర్శించారు. నవాబ్ పేట, మిడ్జిల్ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.


రాత్రి 10 గంటల వరకే బాణసంచా కాల్చాలి



హైదరాబాద్: సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు దీపావళి పండగ సందర్భంగా బాణసంచాను రాత్రి 10 గంటల వరకే కాల్చాలని డీసీపీ చిత్తలూరి శ్రీధర్‌గౌడ్ అన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. బాణసంచా వ్యాపారులు అనుమతి తీసుకున్న తర్వాతనే దుకాణాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అనుమతి లేకుండా బాణసంచా విక్రయిస్తే దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.డీసీపీ: మల్కాజిగిరి జోన్ పోలీస్ స్టేషన్ పరిధిలో టపాసుల వ్యాపారం చేయాలనుకునే వ్యాపారులు ముందుగా డీసీపీ కార్యాలయం, అగ్నిమాపక శాఖ, పేలుడు నియంత్రణ విభాగాల నుంచి అనుమతి తీసుకోవాలి. నిబంధనల ప్రకారం దుకాణాల మధ్య మూడడుగుల దూరం ఉండాలి. ఎదురెదురుగా దుకాణాలను ఏర్పాటు చేయవద్దు. ఇసుకబస్తాలతోపాటు నీటి డ్రమ్ములను, మంటలను ఆర్పే పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలి.

ఇచ్చేది రూ.70 వేలు - వసూలు చేసేది రూ.4 లక్షలు - అధిక వడ్డీ ముఠా అరెస్టు

హైదరాబాద్:అమాయకపు ప్రజల అవసరాలే వడ్డీ వ్యాపారుల ఆదాయాలుగా మారుతున్నా యి. పేదలకు అధిక వడ్డీలకు అప్పులిచ్చి సాధారణం కంటే రెట్టింపు వడ్డీ వసూలు చేస్తూ వారి శ్రమను దోచేస్తున్నారు. అప్పు చెల్లించలేని పక్షంలో కొందరైతే ఏకంగా బెదిరింపులకు దిగుతున్నారు. ఇలా పేదలను దోచుకుంటున్న ముఠాకు పోలీసులు చెక్ పెట్టారు. హైదరాబాద్‌లో అధిక వడ్డీల పేరుతో రుణాలిస్తూ అప్పు తీసుకున్న వారిని బెదిరింపులకు గురిచేస్తున్న అక్రమ ఫైనాన్స్ ముఠాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఎస్‌వోటీ ఎల్బీనగర్ జోన్, ఎల్బీనగర్ పోలీసులు సంయుక్తంగా నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఇప్పటికే ముగ్గురు అరెస్ట్ కాగా తాజా అరెస్టులతో ఈ కేసులో పట్టుబడిన వారి సంఖ్య ఏడుకు చేరింది. మరో నలుగురు పరారీలో ఉన్నారు."సోషల్ మీడియా ద్వారా వడ్డీకి అప్పు



ఇస్తామని ప్రచారం చేశారు. నగదు అత్యవసరమైన వారు గ్యాంగ్?ను సంప్రదిస్తారు. రెండు రోజుల్లోనే మీకు కావాల్సిన నగదు ఇస్తామని నమ్మబలుకుతారు. అలాగే బాధితులకు కావాల్సిన డబ్బు ఇస్తారు. లక్ష రూపాయలు అప్పు కావాలంటే కేవలం రూ.70 వేలు మాత్రమే ఇస్తారు. మిగతా రూ.30 వేలు ఇవ్వరు. ప్రామిసరీ నోట్ మాత్రం రూ.2 లక్షలకు రాయించుకున్నారు. ఆ రూ.70 వేలకు వడ్డీపై వడ్డీ, చక్రవడ్డి ఇలా పలు రకాలుగా రూ.4 లక్షలు చేస్తారు. ఆ రూ.4 లక్షలు ఇచ్చేంతవరకూ బాధితులను వేధిస్తూనే ఉంటారు" - సుమతి, మల్కాజిగిరి సీపీఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారిని లక్ష్యంగా చేసుకుని అధిక వడ్డీలకు రుణాలిస్తూ ప్రామిసరీ నోట్లు, ఖాళీ చెక్కులపై సంతకాలు తీసుకుని వేధింపులకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది. ఓ వృద్ధ మహిళా డాక్టర్‌ను సైతం మోసగించి, ఆమెకు చెందిన రెండు కార్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. నిందితుల నుంచి రెండు కార్లు, 9 మొబైల్ ఫోన్లు, 25 ప్రామిసరీ నోట్లు, 22 ఖాళీ చెక్కులు, భూమికి సంబంధించిన పత్రాలు, నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఇప్పటివరకు ఏడుగురు బాధితులను గుర్తించగా మరో 20 మంది వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. మల్కాజిగిరి సీపీ సుమతి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ జరిగింది. అక్రమ ఫైనాన్స్ దందాలు, అధిక వడ్డీ వసూళ్లు, బెదిరింపులకు పాల్పడితే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

ఫలితాలు తేడాగా వస్తాయని చంద్రబాబుకు భయం పట్టుకుంది: వల్లభనేని వంశీ



కడప జిల్లా :
రాష్ట్రంలోని అధికార కూటమి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పరిషత్ ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతోనే ప్రభుత్వం అక్రమాలకు, రిగ్గింగ్‌కు పాల్పడుతోందని ఆరోపించారు. గన్నవరం జడ్పీ హైస్కూల్‌లో తన ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం వంశీ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు."ప్రభుత్వంపై ప్రజలు కోపంగా ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫలితాలు తేడాగా వస్తాయనే భయం చంద్రబాబుకు పట్టుకుంది. అందుకే నామినేషన్లు వేయనివ్వలేదు. వేసినవి రిజెక్ట్ చేశారు. బూత్ ఏజెంట్లను బయటకు పంపి రిగ్గింగ్ చేసుకుంటున్నారు" అని వంశీ ఆరోపించారు. 2024 ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి కూటమి అధికారంలోకి వచ్చిందని ఆయన విమర్శించారు."సంపద సృష్టిస్తాం, అందరికీ పంచుతాం అని హామీలు ఇచ్చారు. 30 నెలల పాలనలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదు" అని వంశీ అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఎవరైనా ఐదేళ్ల పాటు కేవలం టెంపరరీ కస్టోడియన్ మాత్రమేనని వ్యాఖ్యానించారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఎక్కువ కాలం ఆపలేరని, ప్రజలు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటారని ఆయన స్పష్టం చేశారు.

గుండెపోటుతో పోలింగ్ అధికారిణి మృతి - విచారం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

అనంతపురం జిల్లా :
కూడేరు మండలం కదదరకుంటలో విషాదం చోటు చేసుకుంది. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారిణి గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయారు. ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న హరిత గౌడ్‌కు గుండెపోటు రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. అప్రమత్తమైన సహచర సిబ్బంది, పోలీసులు ఆమెను కూడేరు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందారు. హరిత గౌడ్ రాయదుర్గంలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు.విచారం వ్యక్తం చేసిన సీఎం : అనంతపురం జిల్లాలోని పోలింగ్ కేంద్రంలో ఎన్నికల విధులు నిర్వహిస్తూ అస్వస్థతకు గురై పోలింగ్ అధికారి హరిత మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. హరిత (58) అనంతపురం జిల్లా డి.హీరాహాల్ మండలం పూలకుర్తి గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేస్తున్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఆమె కూడేరు మండలం కాడదారకుంట పోలింగ్ కేంద్రంలో విధులకు హాజరయ్యారు.అనంతపురం జిల్లా కూడేరు మండలం కాడదారకుంటలో ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న టీచర్ హరిత గౌడ్ గారు గుండెపోటుతో కన్నుమూయడం చాలా



బాధాకరం. అస్వస్థతకు గురైన వెంటనే అత్యవసర వైద్యం అందించినా ఫలితం లేక మృతి చెందడం ఈ విషాదం నెలకొంది. వారికి నివాళులు అర్పిస్తున్నాను. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.ఈ క్రమంలో శ్వాస సంబంధిత సమస్య తలెత్తడంతో పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య బృందం వెంటనే ఆమెను కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించింది. అక్కడ అత్యవసర వైద్య చికిత్స అందించినప్పటికీ నేడు (గురువారం) మధ్యాహ్నం 12.50 గంటలకు ఆమె మరణించారు. హరిత మృతి పట్ల ముఖ్యమంత్రి ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. హరిత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మరోవైపు ఎన్నికల విధుల్లో పోలింగ్ అధికారి మృతి పట్ల పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. హరిత గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి– లోకేశ్ : ఎన్నికల విధుల్లో ఉండగా టీచర్ హరిత గౌడ్ గుండెపోటుతో కన్నుమూయడం చాలా బాధాకరమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. అస్వస్థతకు గురైన వెంటనే అత్యవసర వైద్యం అందించినా ఫలితం లేక మృతి చెందడంతో విషాదం నెలకొందని వెల్లడించారు. హరిత గౌడ్?కి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.పోలింగ్ కేంద్రానికి తాళం : అనంతపురం జిల్లా కల్యాణదుర్గం మండలం పిట్లంపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రం 3లో గందరగోళం చోటు చేసుకుంది. దీంతో సుమారు గంటసేపు పోలింగ్‌ను అధికారులు నిలిపివేశారు. అధికారులు వారిని బయటకు పంపి పోలింగ్ కేంద్రానికి తాళం వేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు విషయాన్ని ఆరా తీసి ఇరువర్గాల వారితో మాట్లాడారు. మరోసారి ఇరువర్గాల వారు పోలింగ్ కేంద్రంలోకి దూసుకురాగా, రూరల్ సీఐ గంగాధర సిబ్బందితో కలిసి వారిని చెదరగొట్టారు. కేవలం ఓటువేసేవారిని క్యూలో నిలుచోబెట్టి మళ్లీ పోలింగ్ ప్రారంభించారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయి.. ఓటమి భయంతోనే వైసీపీ అరాచకాలు: పల్లా

అమరావతి:జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో వైసీపీ హింసకు పాల్పడుతోందన్న పల్లా ఓటమి భయంతోనే ఓటర్లను భయపెట్టి గెలవాలని చూస్తున్నారని విమర్శలు పులివెందుల, కడప గొడవలకు జగన్ కారణమని ఆరోపణ అర్బన్ ఎన్నికల ఫలితాలే వైసీపీ భయానికి నిదర్శనమని వ్యాఖ్యలుప్రజాస్వామ్య విలువలను కాపాడతామన్న టీడీపీ ఏపీ చీఫ్ రాష్ట్రంలో జరుగుతున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతోనే వైసీపీ అరాచకాలకు, హింసకు పాల్పడుతోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ఆరోపించారు. గొడ్డలి పార్టీ అబద్ధాలు, దౌర్జన్యాలతో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి గెలవాలని చూస్తోందని ఆయన విమర్శించారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టిస్తున్నారని అన్నారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కూటమికి సుమారు 95 శాతం స్ట్రైక్ రేట్‌తో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని పల్లా శ్రీనివాసరావు గుర్తుచేశారు. అదే ఫలితం ఈ ఎన్నికల్లోనూ పునరావృతం అవుతుందనే భయంతోనే జగన్ హింసాత్మక మార్గాలను ఎంచుకున్నారని ఆయన దుయ్యబట్టారు. "పులివెందులలోని ఎర్రిపల్లిలో బాంబు దాడులతో ఓటర్లను భయపెట్టే ప్రయత్నాలు చేయడమే ఇందుకు నిదర్శనం.



రాష్ట్రవ్యాప్తంగా ఓటింగ్ శాతం ప్రశాంతంగా నమోదవుతుంటే, కడపలో తక్కువగా ఉండటానికి వైసీపీ కుట్రలే కారణం" అని ఆయన స్పష్టం చేశారు. కడప ఎంపీ అవినాశ్ రెడ్డి, జగన్ కుటుంబ సభ్యులు నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ బూత్‌లలోకి ప్రవేశిస్తూ ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలోని పలుచోట్ల వైసీపీ అరాచకాలకు పాల్పడుతోందని పల్లా ఉదాహరణలతో వివరించారు. కుప్పంలో బయటి ప్రాంతాల నుంచి రౌడీలను తీసుకొచ్చి దొంగ ఓట్లు వేయించే ప్రయత్నం చేస్తున్నారని, తిరుపతిలో గతంలో మాదిరిగానే ఆధార్ కార్డులు మార్చి నకిలీ ఓటర్లతో ఓట్లు వేయిస్తున్నారని ఆరోపించారు. రామచంద్రపురంలో ఓటర్లకు డబ్బు పంచి బలవంతం చేయడం, జమ్మలమడుగులో మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి కుమారుడి దౌర్జన్యం, రైల్వే కోడూరు, అనంతపురంలో పెట్రోల్ బాంబుల దాడులు వంటి సంఘటనలు వైసీపీ అరాచక విధానాన్ని తెలియజేస్తున్నాయని అన్నారు."రాష్ట్రమంతా ఎన్నికలు స్వేచ్ఛగా జరుగుతుంటే పులివెందుల వంటి ప్రాంతాల్లోనే గొడవలు ఎందుకు జరుగుతున్నాయో ప్రజలు ఆలోచించాలి. ఇది రాజకీయమా లేక రౌడీజమా?" అని పల్లా శ్రీనివాసరావు నిలదీశారు. పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయడానికి వస్తుంటే పెట్రోల్ బాంబులు వేయడం, బూత్ క్యాప్చరింగ్ వంటి దుర్మార్గపు చర్యలకు వైసీపీ పాల్పడుతోందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు స్వేచ్ఛగా బయటకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని పల్లా తెలిపారు. జగన్ ఇప్పటికైనా దుష్ప్రచారాలు, హింసా రాజకీయాలు మానుకుని ప్రజా తీర్పును గౌరవించాలని హితవు పలికారు. విద్వేషం, హింస ద్వారా గెలవాలనుకుంటే రాయలసీమ ప్రజలతో సహా రాష్ట్ర ప్రజానీకం ఎవరూ సహించరని హెచ్చరించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.


అనంతపురం 45వ డివిజన్‌లో ఉద్రిక్తత.. రాళ్ల దాడిలో టీడీపీ నేతలకు గాయాలు



అనంతపురం, నవంబర్ 01: రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఈ క్రమంలో అనంతపురంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. నగర పాలక సంస్థ పరిధిలోని 45వ డివిజన్‌లో వైసీపీ నేతలు రెచ్చిపోయారు. పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఎన్నికల సామాగ్రిని ధ్వంసం చేసి దౌర్జన్యానికి దిగారు. దొంగ ఓట్లు వేస్తూ రిగ్గింగ్‌కు తెగబడ్డారు. వారిని టీడీపీ నేతలు అడ్డుకోబోయారు. దీంతో ఆగ్రహించిన వైసీపీ మూకలు.. వారిపై రాళ్లతో దాడికి దిగారు.
వైసీపీ నేతల దాడిలో ఇద్దరు టీడీపీ నేతలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. పోలింగ్ జరుగుతున్న వేళ.. వైసీపీకి చెందిన కార్పొరేటర్ అభ్యర్థి అనిల్ రెడ్డి పులివెందుల నుంచి భారీగా జనాన్ని తెప్పించుకున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి. పోలింగ్ కేంద్రంలోకి అనిల్ రెడ్డి చొరబడి రిగ్గింగ్‌కు పాల్పడ్డారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

విదేశీ ఉద్యోగాల పేరుతో మోసం.. ఏజెంట్‌పై పీడీ యాక్ట్ నమోదు

విశాఖపట్నం, నవంబరు 5 : కంబోడియా, మయన్మార్ దేశాలకు నిరుద్యోగ యువతను తరలించి సైబర్ నేరాలకు పాల్పడుతున్న ప్రధాన ఏజెంట్ చుక్క రాజేశ్ వినయ్ కుమార్‌పై విశాఖపట్నం పోలీసులు పీడీ (ఋణ) యాక్ట్ నమోదు చేశారు. తక్కువ చదువుకున్నా పర్లేదంటూ, ఏసీ రూముల్లో లక్షల్లో జీతమంటూ ఆశచూపించి అమాయకులను ఏజెంట్ మోసం చేసినట్లుగా పోలీసులు గుర్తించారు.



గాజువాక కేంద్రంగా ఇన్‌స్టిట్యూట్ నడుపుతున్న రాజేశ్ పలువురు నిరుద్యోగులను విదేశాలకు పంపి మోసం చేసినట్లుగా పోలీసులు నిర్ధారించారు.కంబోడియా, బ్యాంకాక్ వెళ్లిన యువకులతో ఇండియాకు వ్యతిరేకంగా సైబర్ స్కామ్స్ చేయిస్తూ అక్కడ తీవ్ర వేధింపులకు గురిచేశారని బాధితులు పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. నిరుద్యోగుల నుంచి నగదు, ఫోన్‌పే ద్వారా డబ్బులు వసూలు చేసి ఫ్లైట్ టికెట్లు, ఈ-వీసాలను ఏజెంట్ రాజేశ్ ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడ ఉండే విదేశీ ఏజెంట్లకు ఇక్కడి నిరుద్యోగులను అమ్ముకుంటున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు.విదేశాల్లో భారీ వేతనాల వస్తాయని.. డేటా ఎంట్రీ ఉద్యోగాల పేరుతో మభ్యపెట్టే నకిలీ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని పోలీసులు సూచించారు. ఆగ్నేయ దేశాలకు వెళ్లి సైబర్ నేరాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన

కొఠియా గ్రామాల్లో ఓటర్లను అడ్డుకుంటున్న ఒడిశా పోలీసులు.. మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వార్నింగ్


అమరావతి,ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో మళ్లీ ఉద్రిక్తత గిరిజనులపై దాడులు చేస్తే సహించబోమన్న మంత్రి సంధ్యారాణి సీఎం చంద్రబాబు కొఠియాపై ప్రత్యేక దృష్టి సారించారని వెల్లడి ఆంధ్ర-ఒడిశా సరిహద్దులోని వివాదాస్పద కొఠియా గ్రామాల్లో మరోసారి ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎన్నికల వేళ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళుతున్న గిరిజనులను ఒడిశా పోలీసులు అడ్డుకుంటూ, వేధింపులకు గురిచేయడం కలకలం రేపింది. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కొఠియా గ్రామాల్లో పర్యటించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ఒడిశా అధికారుల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి



సంధ్యారాణి మాట్లాడుతూ... కొఠియాలోని 29 గ్రామాల్లో ఒడిశా అధికారులు, పోలీసుల ఆగడాలు మితిమీరిపోయాయని విమర్శించారు. గిరిజనులను బెదిరించడం, దాడులు చేయడం, చివరకు కిడ్నాప్‌లకు పాల్పడటం దారుణమన్నారు. "ఎన్నికలు వద్దనుకుంటే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలి కానీ, అమాయక గిరిజనులపై ప్రతాపం చూపడం ఏమిటి?" అని ఆమె ప్రశ్నించారు. ఆంధ్ర-ఒడిశా సరిహద్దును భారత్-పాకిస్థాన్ సరిహద్దులా మార్చవద్దని హెచ్చరించారు. గిరిజనుల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును అడ్డుకునే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు.కొఠియా గ్రామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారని, మంత్రి నారా లోకేశ్, హోంమంత్రి వంగలపూడి అనిత ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని మంత్రి తెలిపారు.

ఏపీలో ముగిసిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్.. ఎల్లుండి కౌంటింగ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల సమరంలో కీలక ఘట్టమైన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. కొన్ని ప్రాంతాల్లో వర్షం కారణంగా ఉదయం పోలింగ్ మందకొడిగా సాగినా, మధ్యాహ్నం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. చెదురుమదురు ఘర్షణలు, వాగ్వాదాలు మినహా పోలింగ్ ప్రక్రియ చాలా వరకు ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు.




మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 58.55% పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి ఈ శాతం 65 నుంచి 68 శాతం మధ్య ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. రాయలసీమ, కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనగా, కొన్ని గిరిజన, తీర ప్రాంతాల్లో పోలింగ్ శాతం కాస్త తక్కువగా నమోదైనట్లు సమాచారం. ఈ ఎన్నికల బరిలో నిలిచిన సుమారు 21,012 మంది అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 659 జడ్పీటీసీ స్థానాలకు గాను 77 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 9,821 ఎంపీటీసీ స్థానాలకు గాను 2,051 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఈరోజు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నే సాగినప్పటికీ, పల్నాడు, అనంతపురం, చంద్రగిరి, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదాలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. కొన్ని చోట్ల పెట్రోల్ బాంబులతో దాడులు జరిగాయి. కొన్ని చోట్ల ఇరువర్గాలు కర్రలు, రాళ్లతో దాడులకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. అయితే, సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనల వల్ల పోలింగ్‌కు పెద్దగా అంతరాయం కలగలేదు. పోలింగ్ ముగిసిన వెంటనే అధికారులు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీళ్లు వేసి, కట్టుదిట్టమైన భద్రత నడుమ

ఫేక్ జగన్, ఫేక్ షెడ్యూల్.. వైసీపీ ఫేక్ ప్రచారం

అమరావతి:"ఫేక్ జగన్, ఫేక్ షెడ్యూల్ ఇచ్చి ఫేక్ ప్రచారం చేస్తున్నారు" అంటూ పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి వైఎస్ జగన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఓటు వేయడా నికి పులివెందుల వచ్చిన జగన్, తన అనుచ రులతో దౌర్జన్యాలు చేయించి, తిరిగి టీడీపీపైనే నిందలు వేస్తున్నారని ఆయన ఆరోపించారు. యథేచ్ఛగా రిగ్గింగ్‌కు పాల్పడుతున్న వైసీపీకి ప్రజా స్వామ్యం గురించి మాట్లాడే అర్హతే లేదని ఒక వీడియో సందేశం ద్వారా ధ్వజమెత్తారు. హెలికాప్టర్ ల్యాండింగ్ వివాదంపై బీటెక్ రవి స్పందిస్తూ, "పోలీసులకు తప్పుడు హెలికాప్టర్ షెడ్యూల్ ఇచ్చింది జగన్ రెడ్డి. నిర్ణీత సమయం కంటే ముందే వచ్చినా పోలీసులు ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు. అయినా, హెలికాప్టర్ ల్యాండింగ్‌కు , ఇంధన ం అయిపోవడంతో అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చిందని సాక్షి మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారు.



ఆరు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ- జుజ కీలక నిర్ణయం



న్యూ ఢిల్లీ :ఆరు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్ చేపట్టనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. అర్హులైన ఓటర్లు, ముఖ్యంగా యువతను ఓటరు జాబితాలో చేర్చడమే ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని తెలిపింది. ఈ ప్రక్రియ కోసం సిబ్బందిని సమకూర్చాలని ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు ఈసీ లేఖ రాసింది. నకిలీ ఎంట్రీలు, ఒకే పేరుపై రెండు ఓట్లు ఉన్నట్లు వస్తున్న ఫిర్యాదులపై కచ్చితంగా క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని ఈసీ స్పష్టం చేసింది. ఒక పోలింగ్ కేంద్రం పరిధిలో రెండు శాతానికి మించి ఓట్ల తొలగింపు ఉన్నా, లేదా ఒకే వ్యక్తి ఐదు కంటే ఎక్కువ అభ్యంతరాలు వ్యక్తం చేసినా జు=ాలు స్వయంగా వాటిని పరిశీలించాలని ఆదేశించింది. కొత్త ఓటరు నమోదు కోసం ఇచ్చే ఫారం 6 మార్పులు, చేర్పుల కోసం ఇచ్చే ఫారం 8లో ఆధార్ వివరాలు సమర్పించడం పూర్తిగా స్వచ్ఛందం అని ఈసీ స్పష్టం చేసింది. ఆధార్ వివరాలు ఇవ్వలేదనే కారణంతో ఏ ఒక్క దరఖాస్తునూ తిరస్కరించరాదని, ఇప్పటికే ఉన్న పేరును ఓటరు జాబితా నుంచి తొలగించరాదని పేర్కొంది.అరుణాచల్ ప్రదేశ్, చండీగఢ్, దాద్రా నగర్ హవేలీ, డామన్ దయ్యూ, మిజోరం, ఒడిశా, సిక్కింలో ఓటర్ల జాబితాల వార్షిక ప్రత్యేక సంక్షిప్త సవరణను ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. 2027 ఏప్రిల్ 1, జులై 1, అక్టోబర్ 1న అర్హత పొందే వారి నుంచి ముందస్తు దరఖాస్తులను స్వీకరించడానికి వీలు కల్పించడం. అభ్యంతరాల పరిశీలన అనంతరం ముసాయిదా ఓటర్ల జాబితాలు నవంబర్ 30న ప్రచురించనున్నారు. 2027 జనవరి 21న తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు.మరోవైపు, 10 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్) షెడ్యూల్‌ను తర్వాత ప్రకటిస్తామని ఎన్నికల సంఘం తెలిపింది. ఎందుకంటే, ఆయా రాష్ట్రాల్లో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఇప్పటికే కొనసాగుతోందని పేర్కొంది. అలాగే, ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలైన ఆంధ్రప్రదేశ్, హరియాణా, ఝార్ఖండ్, కర్ణాటక, మహారాష్ట్ర, మేఘాలయ, నాగాలాండ్, దిల్లీ, త్రిపుర, తెలంగాణ రాష్ట్రాల గురించి ప్రస్తావించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతోందని, కొన్ని చోట్ల ముగిసిందని తెలిపింది. ఇంకా ప్రారంభం కాని హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్, లద్దాఖ్?లకు , అక్కడి వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్‌ను విడిగా ప్రకటిస్తామని ఈసీ తెలిపింది.

'ప్రతిసారీ ఫెయిల్.. ప్రతిసారీ కొత్త సాకు'.. రాహుల్ గాంధీపై సీఎం యోగి సెటైర్స్..



ఉత్తరప్రదేశ్: ఉత్తరప్రదేశ్‌లోని గాజియాబాద్ రాజ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో గురువారం నిర్వహించిన 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.. అరాచకాన్ని తొలగించండి' పాదయాత్రలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌కు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, బీజేపీ నాయకులు, పార్టీ పదాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పాద యాత్ర అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం యోగి ఆదిత్యనాథ్ కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష కూటమిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాజకీయాల్లో ఎదురవుతున్న వైఫల్యాలకు బాధ్యత తీసుకోకుండా ప్రతిసారీ కొత్త కారణాలు వెతుక్కుంటున్నారంటూ విమర్శించారు. రాహుల్ గాంధీ పరిస్థితి పదేపదే పరీక్షల్లో ఫెయిలవుతూ, ప్రతిసారీ తన వైఫల్యానికి కొత్త సాకు చెప్పే గ్రామీణ విద్యార్థిలా తయారైందని ఎద్దేవా చేశారు.తన విమర్శలకు ఆసక్తికరమైన ఉదాహరణను జోడిస్తూ.. సీఎం యోగి ఓ కథను సభలో వివరించారు. ఒక గ్రామంలో ఓ విద్యార్థి పదేపదే పరీక్షల్లో ఫెయిల్ అవుతుంటాడని.. . రెండోసారి పరీక్షలో సిలబస్‌కు సంబంధం లేని ప్రశ్నలు వచ్చాయని సాకు చెబుతాడని వివరించారు. మూడోసారి పెన్నులో సిరా అయిపోయిందని.. నాలుగోసారి తన ముందు కూర్చున్న విద్యార్థి వేగంగా రాయడం వల్ల తన దృష్టి మరలిందని చెప్పుకుంటాడని వ్యంగ్యంగా వివరించారు. ఈ కథ ద్వారా రాహుల్ గాంధీ రాజకీయ వైఖరిని.. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టే ప్రయత్నం చేశారు. ప్రతి ఓటమికి కొత్త కారణాలు వెతుక్కోవడం కాకుండా, వైఫల్యాలకు బాధ్యత వహించాలని ప్రతిపక్ష నేతలకు పరోక్షంగా చురకలు అంటించారు.

మిమ్మల్ని కలిసేందుకు అపాయింట్‌మెంట్ ఎందుకు? ఐపీఎస్‌పై వ్యక్తి ఫైర్



మహారాష్ట్ర:
మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి ఇటీవల ఐఏఎస్ అధికారిపై ఫైరైన ఉదంతం ప్రస్తుతం స్థానికంగా చర్చకు దారితీసింది. నాగ్‌పూర్‌లో ఈ ఘటన వెలుగు చూసింది. ఐఏఎస్ ఆఫీసర్‌ను కలిసేందుకు అపాయిం ట్‌మెంట్ ఎందుకని స్థానిక జన్‌బద్లావ్ పార్టీకి వ్యవస్థాపకుడు యశ్ గోర్‌ఖెడే ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పార్టీ ఫేస్‌బుక్ పేజీలో ఈ వీడియోను షేర్ చేశారు.ఐఏఎస్ ఆఫీసర్ ఏదో కాన్ఫరెన్స్‌లో ఉండగా గోర్‌ఖెడే అపాయిం ట్‌లేకుండా వెళ్లారు. మీరు అపాయింట్‌మెంట్ తీసుకున్నారా? అని ప్రశ్నించారు. దీనిపై గోర్‌ఖేడే ఫైరైపోయారు. 'అపాయింట్‌మెంట్ ఎందుకు? మీరు పబ్లిక్ సర్వెంట్. ఓ ప్రైవేటు కంపెనీలో హెచ్‌ఆర్ కాదు. అందుకనే బయట నిలబడ్డా' అని తేల్చి చెప్పారు. ప్రజలకు ఎల్లప్పు డూ అందుబాటులో ఉండాలని అన్నారు.

'ధైర్యం ఉంటే ప్రధానికి అధికారికంగా లేఖ రాయండి'- రాహుల్‌కు అమిత్ షా కౌంటర్

న్యూ ఢిల్లీ :ఎస్ఐఆర్, ఈవీఎంల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ చర్చకు రావాలంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విసిరిన సవాల్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. రాహుల్‌కు నిజంగానే చర్చించాలనే చిత్తశుద్ధి, ధైర్యం ఉంటే ప్రధానమంత్రికి అధికారికంగా లేఖ రాయాలని సూచించారు. ఎస్ఐఆర్, ఈవీఎంలు, చొరబాటుదారుల అంశాలపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.రాహుల్‌పై అమిత్ షా విమర్శలుహరియాణాలోని కర్నాల్‌లో బీజేపీ నిర్వహించిన 'లోక్‌తంత్ర బచావో, అరాజకత హఠావో' యాత్రలో అమిత్ షా ప్రసంగించారు. పార్లమెంట్‌ను సజావుగా నడవనివ్వకుండా బయట రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరిగితే సరిపోదని, ప్రవర్తన కూడా రాజ్యాంగబద్ధంగా ఉండాలని రాహుల్ గాంధీకి హితవు పలికారు. పార్లమెంట్‌లో చర్చలకు సహకరించకుండా వాకౌట్లు చేయడం, ఆందోళనలకు దిగడం కాంగ్రెస్ సంస్కృతిగా మారిందని విమర్శించారు. మృతుల పేర్లతో పాటు మూడు కోట్ల మంది బంగ్లాదేశ్ చొరబాటుదారులు, రోహింగ్యాల బోగస్ ఓట్లను ఎన్నికల సంఘం తొలగిస్తుంటే రాహుల్ గాంధీకి ఎందుకు అభ్యంతరమని ప్రశ్నించారు. చొరబాటుదారులే కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకుగా ఉన్నారని, అందుకే ఓటర్ల జాబితా ప్రక్షాళనను అడ్డుకునేందుకు 'ఓట్ల చోరీ' అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దేశ పౌరులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని, చొరబాటుదారుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తప్పనిసరిగా తొలగించాలని అమిత్ షా పేర్కొన్నారు.పార్లమెంట్‌లో చర్చకు బదులు ఆందోళనలా?ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ చర్చలకు అత్యున్నత వేదిక అని అమిత్ షా అన్నారు. అలాంటి వేదికలో కీలక అంశాలపై చర్చించకుండా కాంగ్రెస్ అడ్డంకులు సృష్టిస్తోందని విమర్శించారు. పార్లమెంట్‌ను పనిచేయనివ్వకుండా బయట వీధుల్లో ఆందోళనలు చేస్తూ అరాచకాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. 80 ఏళ్ల ప్రజాస్వామ్యం తమ మోసాలకు లొంగిపోతుం దని కాంగ్రెస్ భావిస్తోందా అని ప్రశ్నించారు. పార్లమెంట్, శాసనసభలు, గ్రామాలు, పొలాల్లోనూ బీజేపీ కాంగ్రెస్‌కు తగిన సమాధానం ఇస్తుందని వ్యాఖ్యానించారు. ప్రజలను సమీకరించి ఆందోళనలు చేయాలని కాంగ్రెస్ భావిస్తే, ఎదుర్కొనేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, అరాచకాన్ని తొలగించండి' యాత్ర రాహుల్ గాంధీకి బలమైన సమాధానమని పేర్కొన్నారు.ఓటు హక్కు విలువను వివరించిన సీఎం సైనీమరోవైపు, హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ కూడా కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యానికి అతిపెద్ద బలం సామాన్య పౌరుడి ఓటు అని అన్నారు. సంపద, పలుకుబడి, ప్రముఖ కుటుంబాల మద్దతు లేకపోయినా, పోలింగ్ బూత్‌లో ప్రతి పౌరుడికి సమాన ఓటు హక్కు ఉంటుందని వివరించారు. ఆ ఒక్క ఓటు రైతుల కష్టం, కార్మికుల ఆకాంక్షలు, యువత భవిష్యత్తు, మహిళల ఆశలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిర్వహించే ఓటర్ల జాబితా సవరణ సాధారణ ప్రక్రియేనని సైనీ అన్నారు. అయితే కాంగ్రెస్ అసత్యాలను ప్రచారం చేస్తూ దేశవ్యాప్తంగా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ దేశం అభివృద్ధి చెందుతోందని బీజేపీ నేతలు పేర్కొన్నారు.



అధికారం కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుంది: రాహుల్ గాంధీ



న్యూ ఢిల్లీ:మహారాష్ట్రలోని మహాయుతి కూటమిపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇటీవల కొల్హాపూర్‌లో జరిగిన గోకుల్ డెయిరీ కోఆపరేటివ్ ఎన్నికల్లో ప్రజా తీర్పును తారు మారు చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించింది. డైరెక్టర్ల బోర్డులో మెజారిటీని దక్కించుకోవడానికి ఎన్నికల తర్వాత నిబం ధనలను మార్చిందని దుయ్యబట్టారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం తన ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టారు.గోకుల మేం దూధ ఉత్పాదకోం నే భాజపా కో హరా దియా। తో భాజపా నే చునావ కే బాద నియమ బదల దిఏ – 4 డాయరేక్టర ఠరీంసో, 12 కో 16 బనాఓ, బహుమత చురాఓ। యే దూధ ఉత్పాదకోం కే వోట కీ చోరీ హై – జనాదేశ మేం మిలావట। భాజపా ఇతనీ హతాశ హో చుకీ హై కి హర జగహ సత్తా బచానే కే లిఏ కిసీ భీ హద తక జా రహీ హై। దూధ ఉత్పాదకోం కా వోట చురానే వాలే యాద రఖేం – కిసాన భూలతా నహీం।"గోకుల్ డెయిరీ ఎన్నికల్లో పాడి రైతులు బీజేపీ కూటమిని ఓడించారు. అందుకే ఎన్నికల తర్వాత బీజేపీ నిబంధనలను మార్చింది. ఇందుకోసం బోర్డులో నలుగురు డైరెక్టర్లను నియమించి 12 మందిని 16 మందిగా మార్చి మెజారిటీని దొంగలించింది. ఇది ముమ్మాటికి పాల ఉత్పత్తిదారుల ఓట్లను దొంగలించడమే. తీర్పును కల్తీ చేయడమే. అధికారాన్ని కాపాడుకోవడానికి బీజేపీ ఎంతకైనా తెగిస్తోంది. రైతుల ఓట్లను దొంగిలించే వారిని రైతాంగం ఎప్పటికీ మరచిపోదు."– రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత13 స్థానాల్లో కాంగ్రెస్?కు స్పష్టమైన మెజారిటీమరోవైపు, ఈ అంశంపై కాంగ్రెస్ సీనియం నేత పవన్ ఖేడా చేసిన ఎక్స్? పోస్టు రాహుల్?గాంధీ ట్యాగ్? చేశారు. అందులో, ఒక ఎన్నిక ముగిసిన తర్వాత, ఫలితం నచ్చలేదనే కారణంతో ప్రభుత్వం నిబంధనలను ఎలా మారుస్తుందని ఖేడా ప్రశ్నించారు. ప్రతిపాదిత మార్పులపై ఆయన మహారాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్య వ్యతిరేక నిర్ణయాన్ని, సహకార సంస్థల స్వయంప్రతిపత్తిని కాపాడటా నికి తాము సుప్రీంకోర్టును ఆశ్రయిస్తున్నట్లు ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు."అక్టోబర్ 19న జరిగిన గోకుల్ డెయిరీ (కొల్హాపుర్ జిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల సంఘం) ఎన్నిక ల్లో మొత్తం 25 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అందులో కాంగ్రెస్ నాయకుడు సతేజ్ పాటిల్ నేతృత్వంలోని ప్యానెల్ 13 స్థానాలను గెలుచుకుని స్పష్టమైన మెజారిటీ దక్కించుకున్నారు. అధికార మహాయుతి (బీజేపీ కూటమి) ప్యానెల్ కేవలం 12 స్థానాలకే పరిమితమైంది. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడి రోజులు గడుస్తున్నప్పటికీ, ఎన్నికల సమావేశాలకు అవసరమైన 14 మంది డైరెక్టర్ల కోరం లేకపోవడంతో దాని ఛైర్మన్ పదవి ఖాళీగా ఉంది. మహాయుతి మద్దతు ఉన్న డైరెక్టర్లు గైర్హాజరై ఛైర్మన్ ఎన్నికను అడ్డుకున్న తర్వాత, నవంబర్ 10న తిరిగి ఎన్నికలు నిర్వహించాలని బాంబే హైకోర్టు ఆదేశించింది." – పవన్ ఖేడా, కాంగ్రెస్ సీనియర్ నేత'తీర్పును తారుమారు చేసే అవకాశం ఉంది'ఎన్నికైన బోర్డును సజావుగా పనిచేయనివ్వకుండా, మహారాష్ట్ర క్యాబినెట్ బుధవారం ఒక కొత్త ప్రతిపాదనకు ఆమోదం తెలిపిందని పవన్ ఖేడా ఆరోపించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకును మినహాయించి రూ. 500 కోట్లకు పైగా వార్షిక టర్నోవర్ ఉన్న సహకార సంస్థల మేనేజింగ్ కమిటీల్లో ఐదుగురు ప్రభుత్వ నామినేటెడ్ సభ్యులను నియమించాలని నిర్ణయం తీసుకుందన్నారు. దీని ద్వారా ఎన్నికల లెక్కలను మార్చి, పాల ఉత్పత్తిదారుల తీర్పును తారుమారు చేసే అవకాశం ఉందని ఆయన ఆరోపించారు.

దాడులు ఆపితే ఒక బిలియన్ డాలర్‌లు ఇస్తాం. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.



సౌదీ :సౌదీ అరేబియా హౌతీ తిరుగుబాటుదారులమధ్య దాడులతో పశ్చిమాసియా లో ఘర్షణలు తీవ్రస్థాయికి చేరాయి. సౌదీలోని మౌలిక సదుపాయాలు, చమురు క్షేత్రాలను హౌతీలు డ్రోన్‌లు, క్షిపణులతో టార్గెట్ చేస్తుండటంతో సంపన్న దేశం తీవ్ర ఆర్థిక, ప్రాణ నష్టాలను చవిచూస్తున్నది. హర్మూజ్ జలసంధి లో ట్యాంకర్లపై ఇరాన్ చేస్తున్న దాడులవల్ల గల్ఫ్ దేశాల నుంచి చమురు ఎగుమతులకు కూడా అంతరాయం కలుగుతున్నది.దేశంలోని విమానాశ్రయాలు, చమురు కేంద్రాలపై దాడులు మరింత తీవ్రమవుతున్న నేపథ్యంలో యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ ఎట్టకేలకు హూతీలతో రాజీకొచ్చారు. కాల్పుల విరమణ కోసం ఇరాన్ మధ్యవర్తిత్వంతో తిరుగుబాటుదా రులకు ఓ ఆఫర్ ఇచ్చారు. హౌతీలు తమ దేశంపై దాడులను పూర్తిగా ఆపితే 1 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.9,500 కోట్లు) ఇస్తామని సౌదీ యువరాజు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మొత్తాన్ని ఇరాన్ ద్వారానే హూతీలకు అందించే అవకాశం ఉంది.ఈ మేరకు ఇజ్రాయెల్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ ఒప్పందం కోసమే ఇటీవల సౌదీ రక్షణ మంత్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ సల్మాన్ టెహ్రాన్‌కు వెళ్లినట్లు సమాచారం. ఆయన వచ్చిన సైనిక రవాణా విమానంలోనే హౌతీలకు ఇవ్వదలిచిన మొత్తం డబ్బును తీసుకువచ్చినట్లు తెలుస్తున్నది. అయితే ఈ విషయాన్ని సౌదీ అధికారులు ధ్రువీకరించాల్సి ఉంది. ఇరాన్ మధ్యవర్తిత్వంతో జరిగిన శాంతి చర్చల్లో టర్కీ ఇంటెలిజెన్స్ చీఫ్, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్, ఐఆర్‌జీసీ సీనియర్ అధికారులు పాల్గొన్నట్లు తెలిసింది.

ప్రాపర్టీపై వివాదం.. హోటల్‌లో అయిదుగురి కాల్చివేత



గౌహతి:
అస్సాంలోని గౌహతిలో దారుణం జరిగింది. ఓ హోటల్‌లో అయి దురు కాల్చివేతకు గురయ్యారు. ప్రాపర్టీ ఓనర్, లీజ్‌హోల్డర్ మధ్య ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. హోటల్ బిలాస్ ఇన్‌లో రాత్రి 9 గంటలకు కాల్పులు జరిగాయి. అస్సాం పోలీసు ప్రధాన కార్యాలయానికి 2 కిలోమీటర్ల దూరంలో జరిగింది. ఆరుగురికి బుల్లెట్ గాయాలు కాగా, దాంట్లో అయిదుగురు మృతిచెందినట్లు పోలీసు కమీషనర్ పార్థసారథ మహంత తెలిపారు. నిందితుడిని గణకంట గగోయ్‌గా గుర్తించారు. ప్రాపర్టీ లీజ్‌హోల్డర్ అతను. ఘటన జరిగిన గంటలోనే అతన్ని పల్టన్ బజార్ ఏరియాలో అదుపులోకి తీసుకున్నారు. .32 బోర్ లైసెన్స్ పిస్తోల్‌ను వాడారు. దాన్ని సీజ్ చేశారు. కేసులో దర్యాప్తు జరుగుతున్నది. హోటల్ లీజు అగ్రిమెంట్ అంశంలో గొడవ జరిగిందని, ప్రాపర్టీ వివాదం నేపథ్యంలో ఫైరింగ్ జరిగినట్లు మహంత్ తెలిపారు. మృతిచెందిన అయిదుగురు వ్యక్తులు హోటల్ ఓనర్‌కు సంబంధితులే. దాంట్లో నలుగురు ఒకే కుటుంబసభ్యులు. ఏడాది క్రితం గగోయ్ హోటల్‌ను లీజుకు తీసుకున్నాడు.

ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు- ఫారం 6లో మార్పు పిటిషన్లపై విచారణ

న్యూ ఢిల్లీ ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ఎన్నికల సంఘం దాఖలు చేసిన అఫిడవిట్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు సుప్రీంకోర్టు 10 రోజుల గడువు ఇచ్చింది. ఎస్ఐఆర్ చట్ట నిబంధనలకు అనుగుణంగానే చేపట్టామని, ఈ ప్రక్రియకు సంబంధించిన నిర్ణయాలను ఎన్నికల సంఘంలోని ముగ్గురు సభ్యులూ ఏకగ్రీవంగా ఆమోదించారని ఈసీ తన అఫిడవిట్‌లో పేర్కొంది. మరోవైపు, బిహార్‌లో ఎస్ఐఆర్ సందర్భంగా ఓటరు నమోదు కోసం ఉపయోగించే ఫారం-6లో సుప్రీంకోర్టు అనుమతి లేకుండానే మార్పులు చేశారన్న ఆరోపణలపై దాఖలైన తాజా పిటిషన్‌పైనా ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వీ మోహనతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల సంఘం సోమవారం రాత్రి దాఖలు చేసిన అఫిడవిట్‌పై పది రోజుల్లోగా ప్రత్యుత్తర అఫిడవిట్ సమర్పించాలని తొలి పిటిషనర్ రాకేశ్ కుమార్ సింగ్ తరఫున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్‌ను ఆదేశించింది. ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని అంశాలను



పరిశీలిస్తామని ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారు. రాజ్యసభ సభ్యురాలు దోలా సేన్ దాఖలు చేసిన మరో పిటిషన్‌పై ఎన్నికల సంఘం, ఇతర సంబంధిత పక్షాలకు కూడా ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.ఫారం-6లో మార్పులపై వివాదంబిహార్ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఫారం-6లో మార్పులు చేశారంటూ దోలా సేన్ తన పిటిషన్‌లో ఆరోపించారు. ఆమె తరఫున సీనియర్ న్యాయవాది, ఎంపీ మేనకా గురుస్వామి వాదనలు వినిపించారు. ఫారం-6లో చేసిన మార్పులకు సుప్రీంకోర్టు ఆమోదం ఉందని ఎన్నికల సంఘం తప్పుగా పేర్కొంటోందని ఆమె కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఆరోపణలను ఎన్నికల సంఘం తోసిపుచ్చింది. ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఉపయోగించే చట్టబద్ధమైన ఫారం-6లో ఎలాంటి మార్పులూ చేయలేదని తన 248 పేజీల అఫిడవిట్‌లో స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఆరోపణలు చేయడం విచారకరమని పేర్కొంది.ఎస్ఐఆర్‌కు చట్టబద్ధత ఉందన్న ఈసీప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఈసీ తన వైఖరిని వెల్లడించింది. ఎస్ఐఆర్ నిర్వహణకు చట్టపరమైన అధికారం ఉందని, సంబంధిత ఉత్తర్వులకు ఎన్నికల సంఘంలోని ముగ్గురు సభ్యులూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారని అఫిడవిట్‌లో పేర్కొంది. ఈ అఫిడవిట్‌ను కోర్టులో దాఖలు చేయడానికి కూడా ముగ్గురు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఉప ఎన్నికల కమిషనర్ భాను ప్రకాశ్ యేతురు తరఫున ఈ సమాధానాన్ని దాఖలు చేశారు.



పాక్‌పై భారత్ ఘన విజయం..

చివర్లో ఉత్కంఠ!

- సాఫ్ ఛాంపియన్‌షిప్ ఆరంభ మ్యాచ్‌లో 3-2తో గెలుపు

ఢాకా: దక్షిణాసియా ఫుట్‌బాల్ సమాఖ్య ఛాంపియన్‌షిప్-2026లో భారత ఫుట్‌బాల్ జట్టు అదరగొట్టింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన ఆరంభ మ్యాచ్‌లో 3-2 గోల్స్ తేడాతో ఘన విజయం సాధించింది. మ్యాచ్ ప్రారంభం నుంచే దూకుడుగా ఆడిన భారత ఆటగాళ్లు తొలి అర్ధభాగంలోనే మూడు గోల్స్ చేసి ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు.మ్యాచ్ 13వ నిమిషంలో సుహైల్ అహ్మద్ భట్ తొలి గోల్ చేసి భారత్‌కు ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత కేవలం ఆరు నిమిషాల వ్యవధిలోనే మరోసారి గోల్ సాధించి స్కోరును 2-0కు చేర్చాడు. 32వ నిమిషంలో మాంగ్లెంతాంగ్ కిప్‌గెన్ మూడో గోల్ చేయడంతో భారత్ 3-0 ఆధిక్యంలోకి వెళ్లింది. తొలి అర్ధభాగం ముగిసే సమయానికి భారత జట్టు పటిష్ట స్థితిలో నిలిచింది.అయితే మ్యాచ్ చివరి నిమిషాల్లో పాకిస్థాన్ ఆటగాళ్లు పోరాట పటిమ చూపించారు. 90+1వ నిమిషంలో నజీబ్ గోల్ చేయగా, 90+4వ నిమిషంలో ఫూజీ మరో గోల్ సాధించాడు. దీంతో స్కోరు 3-2కు చేరి మ్యాచ్‌లో ఉత్కంఠ నెలకొంది. అయినప్పటికీ భారత ఆటగాళ్లు ఒత్తిడిని అధిగమించి ఆధిక్యాన్ని కాపాడుకున్నారు. చివరకు 3-2తో విజయం సాధించి సాఫ్ ఛాంపియన్‌షిప్‌లో శుభారంభం చేశారు.

కోహ్లీ బ్యాటింగ్‌కు ఫిదా.. రవిశాస్త్రి ప్రశంసల వర్షం!

గత 7-10 ఏళ్లలో ఆడిన అత్యుత్తమ ఇన్నింగ్స్‌ల్లో ఇదొకటి

పరిమిత ఓవర్ల క్రికెట్‌లో కోహ్లీనే ఆల్‌టైమ్ గ్రేట్

ఇప్పటికీ టెస్టుల్లో రాణించే సత్తా ఉందని వ్యాఖ్య



న్యూఢిల్లీ: టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరోసారి తన బ్యాటింగ్‌తో అభిమానులను అలరించాడు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో అద్భుత ఆటతీరుతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా ఉన్న పిచ్‌పై కివీస్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని కేవలం 51 బంతుల్లోనే 74 పరుగులు సాధించాడు. కోహ్లీ ప్రదర్శనపై మాజీ భారత కోచ్ రవిశాస్త్రి ప్రశంసల వర్షం కురిపించాడు.**అద్భుతమైన ఇన్నింగ్స్..** న్యూజిలాండ్ పేసర్లకు సహకరించిన పిచ్‌పై కోహ్లీ చూపిన ఆత్మవిశ్వాసం, బ్యాటింగ్ నైపుణ్యం అద్భుతమని రవిశాస్త్రి కొనియాడాడు. గత ఏడెనిమిది, పదేళ్లలో కోహ్లీ ఆడిన అత్యుత్తమ ఇన్నింగ్స్‌ల్లో ఇదొకటని అభిప్రాయపడ్డాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఎలాంటి తప్పులు చేయకుండా, ఎంతో సులభంగా బ్యాటింగ్ చేయడం సాధారణ విషయం కాదని పేర్కొన్నాడు. ఇతర బ్యాటర్లకు కష్టంగా అనిపించిన పిచ్‌పై కోహ్లీ మాత్రం తనదైన శైలిలో పరుగులు సాధించాడని ప్రశంసించాడు.**పరిమిత ఓవర్లలో ఆల్‌టైమ్ గ్రేట్..** కోహ్లీ గణాంకాలు, సాధించిన పరుగులు, సెంచరీలు, లక్ష్య ఛేదనలో జట్టును విజయతీరాలకు చేర్చిన తీరు అతడి గొప్పతనానికి నిదర్శనమని శాస్త్రి పేర్కొన్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో కోహ్లీని ఆల్‌టైమ్ అత్యుత్తమ ఆటగాడిగా అభివర్ణించాడు. క్రీజులో ఉన్నప్పుడు పరుగుల వేగాన్ని నియంత్రిస్తూ, అవసరమైన సమయంలో దూకుడు పెంచడం అతడి ప్రత్యేకత అని తెలిపాడు.**టెస్టుల్లోనూ ఆడగలడు..** విరాట్ కోహ్లీకి ఇప్పటికీ టెస్టు క్రికెట్‌లో రాణించే సామర్థ్యం ఉందని రవిశాస్త్రి స్పష్టం చేశాడు. అతడి ఫిట్‌నెస్ స్థాయిలు అత్యుత్తమంగా ఉన్నాయని, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆటపై అంకితభావం చూస్తే టెస్టుల్లోనూ సత్తా చాటగలడని అభిప్రాయపడ్డాడు. కోహ్లీని మళ్లీ టెస్టు క్రికెట్‌లో చూడాలని పలువురు అంతర్జాతీయ ఆటగాళ్లు కోరుకుంటున్నారని పేర్కొన్నాడు.

రికార్డుల రారాజు రొనాల్డో రిటైర్మెంట్!

23 ఏళ్ల అంతర్జాతీయ ఫుట్‌బాల్ ప్రయాణానికి ముగింపు..

పోర్చుగల్ తరఫున 234 మ్యాచ్‌లు, 146 గోల్స్



ఫుట్‌బాల్ ప్రపంచాన్ని తన ఆటతీరుతో ఉర్రూతలూగించిన పోర్చుగల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలికాడు. 23 ఏళ్లపాటు పోర్చుగల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆయన తన సుదీర్ఘ ప్రయాణానికి ముగింపు ప్రకటించాడు. ఈ సందర్భంగా తన జాతీయ జట్టు ఏడో నంబర్ జెర్సీని భవిష్యత్తు తరానికి అందించాల్సిన సమయం వచ్చిందని సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించాడు.**రికార్డులే చిరునామాగా..** రొనాల్డో తన అంతర్జాతీయ కెరీర్‌లో ఎన్నో అరుదైన రికార్డులు సృష్టించాడు. పోర్చుగల్ తరఫున 234 మ్యాచ్‌లు ఆడి 146 గోల్స్ సాధించాడు. అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా చరిత్రలో నిలిచాడు. ఐదుసార్లు ఫిఫా అత్యుత్తమ ఆటగాడిగా ఎంపికయ్యాడు. నాలుగు యూరోపియన్ గోల్డెన్ షూ పురస్కారాలను అందుకున్నాడు. కెరీర్‌లో 1,300కు పైగా మ్యాచ్‌లు ఆడిన ఘనత సాధించాడు.**పోర్చుగల్‌కు చిరస్మరణీయ విజయాలు..** 2016లో పోర్చుగల్ యూరో కప్ గెలవడంలో రొనాల్డో కీలక పాత్ర పోషించాడు. 2019, 2025లో నేషన్స్ లీగ్ టైటిళ్లు సాధించిన జట్టులోనూ భాగమయ్యాడు. ఆరు ప్రపంచకప్‌లలో ఆడిన అరుదైన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. ప్రపంచకప్ సాధించాలన్న కల నెరవేరకపోయినా, దేశం తరఫున ఆడినందుకు జీవితాంతం గర్వపడతానని తన వీడ్కోలు సందేశంలో పేర్కొన్నాడు.**క్లబ్ ఫుట్‌బాల్‌లో కొనసాగింపు..** అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలికినప్పటికీ రొనాల్డో ఫుట్‌బాల్‌కు పూర్తిగా దూరం కావడం లేదు. సౌదీ అరేబియా క్లబ్ అల్ నసర్ తరఫున కొనసాగనున్నాడు. పోర్చుగల్ జట్టుకు అందించిన సేవలు, సాధించిన రికార్డులు ఫుట్‌బాల్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనున్నాయి.

రెండో వన్డేలో నితీశ్‌కు చోటు అవసరం లేదు!

● రహానే కీలక వ్యాఖ్యలు..

ఆకిబ్ నబీకి మరో అవకాశం ఇవ్వాలని సూచన



న్యూఢిల్లీ: న్యూజిలాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో టీమిండియా వరుస విజయాలపై దృష్టి సారించింది. తొలి వన్డేలో విజయం సాధించిన భారత జట్టు రెండో మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌లో 2-0 ఆధిక్యం సాధించాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో తుది జట్టు కూర్పుపై చర్చ మొదలైంది. ముఖ్యంగా తెలుగు యువ ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డికి రెండో వన్డేలోనైనా అవకాశం దక్కుతుందా? లేదా? అన్న ఆసక్తి నెలకొంది.ఈ అంశంపై మాజీ భారత క్రికెటర్ అజింక్య రహానే స్పందించాడు. ప్రస్తుత భారత జట్టు కూర్పును పరిశీలిస్తే నితీశ్ కుమార్ రెడ్డిని రెండో వన్డేలో ఆడించాల్సిన అవసరం కనిపించడం లేదని అభిప్రాయపడ్డాడు. నితీశ్ జట్టులో ఉన్నా, లేకపోయినా పెద్దగా తేడా ఉండదని పేర్కొన్నాడు. ప్రస్తుతం జట్టులో ఉన్న ఆటగాళ్లతోనే సమతూకమైన కూర్పు ఉందని రహానే వ్యాఖ్యానించినట్లు సమాచారం.**ఆకిబ్ నబీకి మరో అవకాశం ఇవ్వాలి..** తొలి వన్డేలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన యువ పేసర్ ఆకిబ్ నబీకి మాత్రం మరో అవకాశం ఇవ్వాలని రహానే సూచించాడు. తొలి మ్యాచ్‌లో నబీ ఆరు ఓవర్లు బౌలింగ్ చేసి 33 పరుగులు ఇచ్చినా వికెట్ సాధించలేకపోయాడు. అయినప్పటికీ అతడి ప్రతిభను నిరూపించుకునేందుకు మరో మ్యాచ్‌లో అవకాశం కల్పించాలని అభిప్రాయపడ్డాడు.యువ ఆటగాళ్లకు వరుసగా అవకాశాలు ఇవ్వడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని రహానే పేర్కొన్నాడు. ఒక మ్యాచ్‌లో వికెట్లు తీయలేదని వెంటనే పక్కన పెట్టకుండా, మరోసారి తమ సత్తా చాటుకునే అవకాశం ఇవ్వాలని సూచించాడు. ఈ విషయంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నిర్ణయం కీలకం కానుంది.**తొలి మ్యాచ్‌లో భారత్ విజయం..** ఐదు వన్డేల సిరీస్‌ను భారత్ విజయంతో ప్రారంభించింది. ఆక్లాండ్ వేదికగా జరిగిన తొలి వన్డేలో న్యూజిలాండ్‌ను 185 పరుగులకే ఆలౌట్ చేసింది. వర్షం కారణంగా భారత్ లక్ష్యాన్ని 143 పరుగులకు కుదించగా, 22.4 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. సమిష్టి ప్రదర్శనతో ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది.ఇప్పుడు వెల్లింగ్‌టన్ వేదికగా జరిగే రెండో వన్డేపై భారత జట్టు దృష్టి సారించింది. తొలి మ్యాచ్‌లో సాధించిన విజయోత్సాహంతో బరిలోకి దిగనున్న గిల్ సేన.. మరో గెలుపుతో సిరీస్‌లో ఆధిక్యాన్ని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. నితీశ్‌కు అవకాశం కల్పిస్తారా? ఆకిబ్ నబీని కొనసాగిస్తారా? అన్నది జట్టు ఎంపికలో ఆసక్తికరంగా మారింది.

రంజీ ట్రోఫీలో త్రిపుర సంచలనం..

సౌరాష్ట్రపై ఘన విజయం!

- 133 పరుగుల తేడాతో గెలుపు..

సీజన్‌లో తొలి విజయాన్ని నమోదు



అగర్తలా: రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్-బి మ్యాచ్‌లో త్రిపుర జట్టు సంచలనం సృష్టించింది. రెండుసార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచిన సౌరాష్ట్రను 133 పరుగుల తేడాతో ఓడించింది. గురువారం ముగిసిన ఈ నాలుగు రోజుల మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో త్రిపుర ఈ సీజన్‌లో తొలి విజయాన్ని అందుకుంది.మొదట బ్యాటింగ్ చేసిన త్రిపుర తొలి ఇన్నింగ్స్‌లో 268 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన సౌరాష్ట్ర కేవలం 118 పరుగులకే కుప్పకూలింది. దీంతో త్రిపురకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో త్రిపుర 191 పరుగులు చేసి ఆలౌటైంది. దీంతో సౌరాష్ట్ర ముందు 342 పరుగుల లక్ష్యం నిలిచింది.భారీ లక్ష్య ఛేదనలో సౌరాష్ట్ర రెండో ఇన్నింగ్స్‌లో 208 పరుగులకే పరిమితమైంది. ఆ జట్టు బ్యాటర్ అర్పిత్ వాసవడ 189 బంతుల్లో 89 పరుగులు చేసి ఒంటరి పోరాటం చేశాడు. అయితే మిగతా బ్యాటర్ల నుంచి సహకారం లభించకపోవడంతో జట్టు ఓటమి పాలైంది.**బౌలర్ల విజృంభణ..** త్రిపుర బౌలర్లు సందీప్ సర్కార్, అభిజిత్ సర్కార్ కీలక వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో ప్రధాన పాత్ర పోషించారు. సందీప్ సర్కార్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి ఎనిమిది వికెట్లు సాధించగా, అభిజిత్ సర్కార్ కూడా ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో సందీప్ నాలుగు, అభిజిత్ మూడు వికెట్లు పడగొట్టారు. ఈ విజయంతో నాలుగు మ్యాచ్‌ల్లో ఆరు పాయింట్లు సాధించిన త్రిపుర పాయింట్ల పట్టికలో ఏడో స్థానానికి చేరుకుంది.

సీఎస్‌కే, ఎస్ఆర్‌హెచ్ మధ్య నలుగురు ఆటగాళ్ల మార్పిడి!

● ఐపీఎల్-2027కు ముందే కీలక ట్రేడ్.. చెన్నైకి లివింగ్‌స్టోన్, జాక్ ఎడ్వర్డ్స్ ● హైదరాబాద్ జట్టులోకి ఖలీల్ అహ్మద్, నాథన్ ఎల్లిస్



న్యూఢిల్లీ: ఐపీఎల్-2027 సీజన్‌కు ముందు చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే), సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) జట్లు కీలక మార్పులు చేపట్టాయి. రెండు ఫ్రాంచైజీలు నలుగురు ఆటగాళ్లను పరస్పరం మార్చుకుంటూ ట్రేడ్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్, ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ చెన్నై జట్టులోకి వెళ్లగా.. భారత పేసర్ ఖలీల్ అహ్మద్, ఆస్ట్రేలియా బౌలర్ నాథన్ ఎల్లిస్ హైదరాబాద్ జట్టులో చేరనున్నారు.**చెన్నైకి ఇద్దరు ఆల్‌రౌండర్లు..** లివింగ్‌స్టోన్ గతంలో హైదరాబాద్ జట్టు రూ.13 కోట్లకు కొనుగోలు చేయగా, తాజా ఒప్పందంలో రూ.6 కోట్లకే చెన్నైకి బదిలీ అయ్యాడు. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ రూ.3 కోట్ల పాత ధరతోనే సీఎస్‌కేలో చేరనున్నాడు. గాయంతో గత సీజన్‌లో ఎడ్వర్డ్స్ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేకపోయాడు. లివింగ్‌స్టోన్ కూడా రెండు మ్యాచ్‌లకే పరిమితమయ్యాడు.**హైదరాబాద్‌కు పేసర్ల బలం..** భారత ఎడమచేతి వాటం పేసర్ ఖలీల్ అహ్మద్ రూ.4.8 కోట్ల ధరతో తిరిగి సన్‌రైజర్స్‌లోకి వస్తున్నాడు. గతంలో 2018 నుంచి 2021 వరకు హైదరాబాద్ తరఫున ఆడిన ఖలీల్.. ఐపీఎల్-2025లో చెన్నై తరఫున 14 మ్యాచ్‌ల్లో 15 వికెట్లు పడగొట్టాడు. గత సీజన్‌లో గాయంతో ఐదు మ్యాచ్‌లకే దూరమయ్యాడు. మరోవైపు ఆస్ట్రేలియా పేసర్ నాథన్ ఎల్లిస్ రూ.2 కోట్ల ధరతో ఎస్ఆర్‌హెచ్‌లో చేరనున్నాడు. డెత్ ఓవర్లలో వైవిధ్యమైన బౌలింగ్‌తో రాణించే ఎల్లిస్ రాకతో హైదరాబాద్ బౌలింగ్ విభాగానికి మరింత బలం చేకూరనుంది.**డిసెంబర్ 16న వేలం..** ఐపీఎల్-2027కు సంబంధించిన ఆటగాళ్ల మినీ వేలం డిసెంబర్ 16న గోవాలో జరగనుంది. ఆటగాళ్ల రిటెన్షన్, విడుదలకు నవంబర్ 17 వరకు గడువు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఫ్రాంచైజీలు తమ జట్లను బలోపేతం చేసుకునేందుకు ట్రేడ్‌లు, ఆటగాళ్ల మార్పిడిపై దృష్టి సారిస్తున్నాయి.

ఓటీటీలోకి 'జైలర్-2'.. నవంబర్ 12 నుంచి సందడి!



ఐదు భాషల్లో స్ట్రీమింగ్.. రజనీకాంత్ అభిమానులకు శుభవార్త

హైదరాబాద్: సూపర్‌స్టార్ రజనీకాంత్ అభిమానులకు శుభవార్త. ఆయన నటించిన భారీ యాక్షన్ చిత్రం 'జైలర్-2' ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో నవంబర్ 12 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. గురువారం ప్రైమ్ వీడియో సంస్థ అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటించింది. తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. **భారీ తారాగణంతో..**నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రజనీకాంత్ మరోసారి టైగర్ ముత్తువేల్ పాండియన్ పాత్రలో అలరించారు. మోహన్‌లాల్, హృతిక్ రోషన్, విజయ్ సేతుపతి ప్రత్యేక పాత్రల్లో కనిపించగా.. శివరాజ్‌కుమార్, ఎస్.జే. సూర్య, విద్యాబాలన్, మిథున్ చక్రవర్తి, రమ్యకృష్ణ తదితరులు కీలక పాత్రలు పోషించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. **రికార్డు స్థాయి వసూళ్లు..**థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం భారీ వసూళ్లు సాధించి తమిళ చిత్ర పరిశ్రమలో రికార్డులు సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా రూ.820 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. దీంతో రజనీకాంత్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. థియేటర్లలో విజయవంతమైన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోనూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.

తెలుగు రాష్ట్రాల్లో 'రామాయణ'కు రూ.100 కోట్ల టార్గెట్!



రూ.54 కోట్లకు థియేట్రికల్ హక్కుల విక్రయం.. బ్రేక్ ఈవెన్ సాధ్యమేనా?

హైదరాబాద్: భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన పౌరాణిక చిత్రం 'రామాయణ' తెలుగు రాష్ట్రాల్లో బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర చర్చకు తెరలేపింది. నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతాదేవిగా, యశ్ రావణుడిగా నటించారు. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ చిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. **రూ.54 కోట్లకు హక్కుల విక్రయం..**ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన థియేట్రికల్ హక్కులను ప్రముఖ నిర్మాత, పంపిణీదారు దిల్ రాజు సుమారు రూ.54 కోట్లకు దక్కించుకున్నట్లు ట్రేడ్ వర్గాల అంచనా. ఈ పెట్టుబడిని వెనక్కి రాబట్టి బ్రేక్ ఈవెన్ సాధించాలంటే తెలుగు రాష్ట్రాల్లో సినిమా దాదాపు రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించాల్సి ఉంటుందని చెబుతున్నారు. ఒక హిందీ డబ్బింగ్ చిత్రానికి తెలుగు మార్కెట్‌లో ఇంత భారీ లక్ష్యాన్ని నిర్దేశించడం ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. **యశ్ క్రేజ్‌పై భారీ ఆశలు..**ఈ సినిమాకు తెలుగు రాష్ట్రాల్లో యశ్ క్రేజ్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. 'కేజీఎఫ్' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన యశ్ రావణుడి పాత్రలో కనిపించడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి నటనతో పాటు భారీ విజువల్ ఎఫెక్ట్స్, యుద్ధ సన్నివేశాలు ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటాయన్నది కీలకంగా మారింది. రామాయణ గాథతో తెలుగు ప్రేక్షకులకు ఉన్న అనుబంధం కూడా సినిమాకు కలిసివచ్చే అంశంగా భావిస్తున్నారు. **అడ్వాన్స్ బుకింగ్స్‌పై దృష్టి..**తెలుగు రాష్ట్రాల్లో ముందస్తు టికెట్ బుకింగ్స్ ద్వారా సుమారు రూ.6 కోట్ల వసూళ్లు నమోదైనట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సినిమా విడుదలైన తర్వాత ప్రేక్షకుల నుంచి వచ్చే స్పందన, మౌత్ టాక్ వసూళ్లపై ప్రభావం చూపనున్నాయి. ముఖ్యంగా తొలి వారాంతంలో వచ్చే కలెక్షన్లు రూ.100 కోట్ల లక్ష్యాన్ని చేరుకునే దిశగా కీలకం కానున్నాయి. **దిల్ రాజుకు కీలక పరీక్ష..**భారీ ధరకు హక్కులు సొంతం చేసుకున్న దిల్ రాజుకు ఈ సినిమా వసూళ్లు కీలకంగా మారాయి. ప్రేక్షకుల ఆదరణతోనే పెట్టుబడి వెనక్కి వచ్చే అవకాశం ఉంటుంది. భారీ అంచనాలు, స్టార్ నటీనటులు, ఇతిహాస కథాంశం సినిమాకు బలంగా ఉన్నప్పటికీ.. తెలుగు రాష్ట్రాల్లో రూ.100 కోట్ల గ్రాస్ సాధించడం ఎంతవరకు సాధ్యమవుతుందో చూడాలి.

కుటుంబ భావోద్వేగాలు.. మధురమైన సంగీతంతో 'మాయలేడి'!

నవంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా విడుదల.. రాకేష్ వర్రే, మధుమిత సర్కార్ జంటగా నటించిన చిత్రం



హైదరాబాద్: యంగ్ హీరో, నిర్మాత రాకేష్ వర్రే నటిస్తూ నిర్మిస్తున్న తాజా చిత్రం 'మాయలేడి' విడుదలకు సిద్ధమైంది. క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రశంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. మధుమిత సర్కార్ కథానాయికగా నటిస్తోంది. ఈ నెల 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. తాజాగా హైదరాబాద్‌లో చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. **ప్రేమలోని భావోద్వేగాలే కథాంశం..**దర్శకుడు ప్రశంకర్ మాట్లాడుతూ.. ప్రేమ సంబంధాల్లో ఎదురయ్యే అనేక భావోద్వేగాలను సినిమాలో చూపించామని తెలిపారు. క్రిష్ అనే యువకుడు తన ప్రేయసిలోని విభిన్నమైన భావాలను ఎలా ఎదుర్కొన్నాడన్నది ఆసక్తికరంగా తెరకెక్కించామని చెప్పారు. మంచి సంగీతం, వినోదంతో పాటు చిన్న సందేశం కూడా సినిమాలో ఉంటుందని వెల్లడించారు.

కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునేలా..హీరో, నిర్మాత రాకేష్ వర్రే మాట్లాడుతూ.. 'మన్మథుడు', 'నువ్వు నాకు నచ్చావ్', 'నిన్నే పెళ్లాడతా' వంటి చిత్రాల తరహాలో కుటుంబ అంశాలు, సంగీతానికి ప్రాధాన్యమిస్తూ 'మాయలేడి'ని రూపొందించామని తెలిపారు. 'ఖుషి' తరహా ప్రేమకథను తెరపై చూసి చాలా కాలమైందని, వరుసగా యాక్షన్ చిత్రాలు వస్తున్న తరుణంలో తమ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ మధుమిత సర్కార్, మధురిమ, అంజి, భార్గవ నౌండ్ల తదితరులు పాల్గొన్నారు.

సూర్యతో నజ్రియా.. 'సీన్'తో లీఎంట్రీ!



హైదరాబాద్: ప్రముఖ నటి నజ్రియా నజీమ్ కొంతకాలం విరామం తర్వాత తమిళ చిత్ర పరిశ్రమలోకి తిరిగి వస్తున్నారు. సూర్య హీరోగా నటిస్తున్న 'సీన్' చిత్రంలో కథానాయికగా కనిపించనున్నారు. జీతూ మాధవన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నజ్రియా 'మాయ' పాత్ర పోషిస్తున్నారు. నవంబర్ 6న దీపావళి సందర్భంగా తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది. సూర్యతో నజ్రియా తొలిసారి జోడీ కడుతుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

తెలుగు, దక్షిణాది సినిమాలపై రాధికా ఆప్టే తీవ్ర విమర్శలు!

హీరోయిన్ల ఎంపికపై అభ్యంతరాలు.. హీరోల వయసు, కథల్లోని సంప్రదాయాలపైనా వ్యాఖ్యలు



హైదరాబాద్: నటి రాధికా ఆప్టే తెలుగు, దక్షిణాది చిత్ర పరిశ్రమలపై చేసిన వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. తన తాజా వెబ్‌సిరీస్ 'అక్క' ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఆమె దక్షిణాది సినిమాల్లో హీరోయిన్ల ఎంపిక, కథాంశాలు, నటీనటుల పాత్రలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. **హీరోతో రొమాన్స్ చేయడం ఇబ్బందిగా అనిపించింది..**దాదాపు 12 ఏళ్ల క్రితం తెలుగులో నటించిన ఓ ప్రముఖ హీరో చిత్రంలో తనకంటే చాలా పెద్ద వయసున్న నటుడితో రొమాన్స్ చేయాల్సి వచ్చిందని రాధికా ఆప్టే తెలిపారు. ఆ సినిమాలోని కొన్ని సన్నివేశాలు తనకు అసౌకర్యంగా అనిపించాయని చెప్పారు.

స్మార్ట్‌గా చేయాలనుకుంటే.. కామెడీ అయిపోతుంది!

- 'దొంగ నా కొడుకు'తో హీరోయిన్‌గా పరిచయమవుతున్న సుష్మితా శెట్టి



హైదరాబాద్: తాను ఏదైనా స్మార్ట్‌గా చేయాలనుకుంటే అది చివరకు కామెడీగా మారిపోతుందని 'దొంగ నా కొడుకు' చిత్ర హీరోయిన్ సుష్మితా శెట్టి సరదాగా వ్యాఖ్యానించారు. మౌళి తనూజ్ ప్రశాంత్ హీరోగా, శ్రీను కంబాల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం నవంబర్ 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో మీడియాతో ఆమె మాట్లాడారు. ఈ సినిమాలో తాను చాలా చలాకీగా, కొంచెం తింగరిగా ప్రవర్తించే అమ్మాయి పాత్రలో కనిపిస్తానని సుష్మిత తెలిపారు. హీరో ఈశ్వర్‌ను గాఢంగా ప్రేమించే యువతిగా, ప్రేమ కోసం ఏమైనా చేసే స్వభావంతో తన పాత్ర ఉంటుందని చెప్పారు. తెలియకుండానే కొన్ని నేరాల్లో అమాయకంగా ఇరుక్కుంటూ ఉంటానని వెల్లడించారు. సినిమా చూసిన ప్రేక్షకులు నవ్వుకుంటూ థియేటర్ల నుంచి బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. **శ్రీదేవి స్ఫూర్తితో నటనలోకి..**'దొంగ నా కొడుకు' తనకు కథానాయికగా తొలి చిత్రమని, గతంలో 'జగమే సంగీతం' వెబ్‌సిరీస్‌లో నటించానని తెలిపారు. హైదరాబాద్‌లోనే పుట్టి పెరిగిన తాను విదేశాల్లో చదువుకున్నానని, అక్కడ థియేటర్ కూడా చేశానని చెప్పారు. చిన్నప్పటి నుంచి నృత్యంపై ఆసక్తితో అన్ని రకాల నృత్యాలు నేర్చుకున్నానని, వాటి ద్వారానే నటనపై ఆసక్తి పెరిగిందని వివరించారు. నటి శ్రీదేవి తనకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. **విభిన్న పాత్రలు చేయాలని ఉంది..**'మహానటి' తనకు ఇష్టమైన చిత్రమని, అందులోని అన్ని రకాల భావోద్వేగాలతో కూడిన పాత్ర చేయాలని ఉందని సుష్మిత తెలిపారు. క్రీడా నేపథ్య చిత్రాల్లోనూ నటించాలని ఉందన్నారు.